జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



రేణిగుంట మండలం కుర్రకాల్వ వద్ద నిర్మిస్తున్న వైసీపీ కార్యాలయ భవనం.

### విమానాశ్రయ సమీపాన

## వైసీపీ రాజభవనం

రేణిగుంట, మహానాడు:

వైసీపీకి చెందిన రాజభవనం వెలిసింది. ఏడాదిన్నర కిందట అధికారాన్ని అడ్డుపెట్టుకుని అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని నామమాత్రపు లీజు ధరపై దక్కించుకున్న వైసీపీ పెద్దలు అందులో ఎలాంటి అనుమతులూ లేకుండా "జిల్లా పార్టీ కార్యాలయం పేరిట" భారీ భవంతిని నిర్మించారు.

### లోక్‌సభ 'స్పీకర్'కు

# 'ఫ్యాను' గాలి

- లోక్‌సభ స్పీకర్ ఎన్నికలో ఎన్డీఏ వైపు వైసీపీ
- బిర్లాకు మద్దతునివ్వాలని జగన్ నిర్ణయం
- ఆ మేరకు వైసీపీపీపీ నేత సుబ్బారెడ్డి ప్రకటన
- బీజేపీ కోరిందా? వైసీపీనే ఇచ్చిందా?
- కేసుల భయంతోనే బీజేపీకి జగన్ జైకొట్టారా?
- మరి బీజేపీ జగన్ మద్దతు తీసుకుంటుందా? లేదా?
- వైసీపీ మద్దతునివ్వడంపై టీడీపీ వైఖరేమిటి?
- బీజేపీ వైఖరిని గమనిస్తున్న టీడీపీ ఎంపీలు
- బీజేపీ ఇంకా డబుల్‌గేమ్ ఆడుతోందా?
- వైసీపీ మద్దతు లేకుండానే స్పీకర్ గెలిచే చాన్స్
- అయినా వైసీపీ మద్దతు తీసుకుంటే ఏపీ సంగతేమిటి?
- బీజేపీకి వైసీపీ మద్దతుపై మండిపడుతున్న తమ్ముళ్లు


(మార్తి సుబ్రహ్మణ్యం)

అనుకున్నదే జరుగుతోంది. అవసరార్థం ముసుగుతొలగించాల్సిన పరిస్థితి. తనకు మద్దతునిచ్చిన మైనారిటీలను నిలువునా మోసం చేయక తప్పని అనివార్యం. ఘోర పరాజయం మూటకట్టుకుని.. మళ్లీ ప్రతి శుక్రవారం కోర్టు ముందు, చేతులుకట్టుకుని నిలబడే పరిస్థితిని తప్పించుకునే ఎత్తుగడ. మళ్లీ కాళ్లబేరానికి భలే సమయం. తన విధ్వంసపాలనపై.. రాష్ట్రంలో వెల్లువెత్తే కేసులను తప్పించుకునే ముందస్తు రాజకీయ ఎత్తుగడ. దానికి లోక్‌సభ స్పీకర్ ఎన్నిక వేదిక. అందుకే బేషరతుగా



ఎన్డీయేకు మద్దతు. ఎలాగైతేనేం ఢిల్లీకి దగ్గర కావాలి. ఇదీ జగన్ తాజా అడుగు.

అటు బీజేపీ కూడా జగన్ ఇచ్చే మద్దతు అవసరం లేకపోయినా.. రా రమ్మని ఆనందంగా ఆహ్వానిస్తున్నట్లుంది. అంటే.. మళ్లీ ఏపీలో బీజేపీ డబుల్‌గేమ్ మొదలుపెట్టిందన్నమాట. మరి అప్పుడు ఎన్డీయేలో ఉన్న టీడీపీ ఏం చేయాలి? ఏం చేస్తుంది? టీడీపీ బలం చూసి భయపడి.. బీజేపీ తనకు జగన్ ఇచ్చే మద్దతు వద్దంటుందా? లేక ముందు..



'గండం గడచి పిండం బయటపడట'మే ప్రధానం అనుకుంటుందా? ఇదీ ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ ఎన్నిక వైచిత్రి.

వైసీపీపై బీజేపీ వైఖరికి సరైన సమయం-వేదిక లభించింది. లోక్‌సభ స్పీకర్‌గా ఓంప్రకాష్ బిర్లాను ఎంపిక చేసిన ఎన్డీయేకు లోక్‌సభలో తగినంత మెజారిటీ ఉంది. ఆ ప్రకారం పెద్దగా కష్టపడకుండానే స్పీకర్ ఎన్నికలో విజయం సాధించవచ్చు. పైగా లోక్‌సభలో అత్యధిక స్థానాలున్న ప్రతిపక్ష మిగతా.. 2లో



### మరు జన్మ ఉంటే... మళ్లీ కుప్పం

# ముద్దుబిడ్డగానే పుడతా

- ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేరుస్తాం
- సంక్షేమానికి పెద్దపీట వేసి..అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం
- కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి.. అయినా రాష్ట్రాన్ని నిలబెడతాం
- ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల...ఎక్కడ చూసినా అవినీతే
- వైసీపీ పాలనలో దెబ్బతిన్న రంగాలపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తాం
- రైతుల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి ఇస్తాం
- 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైతే...8 సార్లు కుప్పం నుంచే గెలిచాను
- కుప్పం ప్రజలతో నాది విడదీయలేని బంధం...
- వెనకబాటుతనం ఉండే కుప్పాన్ని అభివృద్ధి చేయాలని నాడు ఈ నియోజకవర్గానికి వచ్చాను
- ప్రత్యేక ప్రణాళికతో కుప్పాన్ని దేశంలో మోడల్ నియోజకవర్గం చేస్తా
- కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా సుజల శ్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించిన సీఎం
- రాజధానికి రూ.4.5 కోట్ల విరాళం అందించిన డ్వాక్రా సంఘాలకు సీఎం అభినందన

కుప్పం,మహానాడు:

రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి...అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం రూ.10 ఇచ్చి ప్రజల నుండి రూ.100 దోచిందని...తమ ప్రభుత్వం రూ.15 ఇచ్చి...రూ.100 సంపాదించే మార్గం చూపుతుందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా, పేదరికం లేని సమాజం సాధించేలా పాలన అందిదస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం మొదటి రోజు శాంతిపురం మండలం, చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా సుజల శ్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించారు.

అనంతరం కుప్పంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మిగతా.. 9లో



## తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన
- ముగ్గురు కేంద్ర మంత్రులతో భేటీ
- వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి
- లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరు
- సమాఖ్య స్ఫూర్తిని చాటుతున్న ముఖ్యమంత్రి

ఢిల్లీ,మహానాడు:

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపీకైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. మిగతా.. 2లో



## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

- గత ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నిలిపేసిన పథకాలు ఏంటి?
- జిడిపి అధికంగా వచ్చే రంగాల పైన దృష్టి సారించాలి
- వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారుల తో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, మహానాడు:

గత ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిలిపివేసిన వ్యవసాయ పథకాలు ఏంటి.. అందుకు గల కారణాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమావేశంలో వ్యవసాయ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వంతో మిగతా.. 2లో

## విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా..

- దేశం మెచ్చేలా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు
- గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం
- ఉద్యోగులను చిన్నచూపు చూడను.. వారి నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాను
- సమస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరిచేందుకు కృషి
- సమస్యలను చెప్పడమే కాదు... ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ.. వాటిని నోట్ చేసుకున్న పవన్ కళ్యాణ్

మంగళగిరి,మహానాడు:



'భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం... దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు. ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నాను' అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖా మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు.

గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయి అన్నారు. వాటిని తిరిగి గాడిలోపెట్టడం సాధారణ విషయం కాదు.. అయినా ప్రజలకు ఉపయోగపడేలా మిగతా.. 2లో



పోలీసుల ఓవరాక్షన్

3లో




బిజెపికి తోకలా రేవంత్

3లో




సమస్యలు ఒకేసారి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వలేం

3లో




నామినేట్ పోస్టులకు చంద్రబాబు పచ్చ జెండా

8లో



ప్లీజ్... ప్రధాన పతిపక్షనేత హెూదా ఇవ్వండి

4లో



జగన్‌రెడ్డీ.. నీ ముందు కిమ్ కూడా దిగదుడుపే

5లో



గవర్నమెంట్ డబ్బులతో కాకుండా సొంత డబ్బులతో చేస్తారా?

6లో



చట్టం చూస్తూ ఉరుకుంటుందా జగన్ రెడ్డి?

7లో

2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024



## పార్లమెంట్‌లో తెలుగు నటి రచన ప్రమాణం

లోక్‌సభ సభ్యురాలిగా తెలుగు నటి రచనా బెనర్జీ ప్రమాణ స్వీకారం చేశారు. పశ్చిమ బెంగాల్లోని హుగ్లీ నియోజకవర్గం నుంచి ఆమె తృణమూల్ కాంగ్రెస్ తరుపున పోటీ చేసి గెలిచారు. రాజకీయ అరంగేట్రంతోనే ఆమె విజయం సాధించారు. కాగా, తెలుగులో పలు హిట్ సినిమాల్లో రచన నటించి అందరికీ సుపరిచితురాలు అయ్యారు.

## ఉచిత విద్యుత్‌పై కీలక ప్రకటన



ఉచిత వ్యవసాయ విద్యుత్తుపై ఏపీ మంత్రి గొట్టిపాటి కీలక ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయానికి నిరంతరంగా ఉచిత విద్యుత్ సరఫరా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి అగ్ర ప్రాధాన్యం ఇవ్వాలని డిస్కంలకు సూచించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలు, లూజుగా ఉన్న లైన్లు, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల విషయంలో రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# లోక్‌సభ 'స్పీకర్'కు 'ఫ్యాను' గాలి

(మొదటిపేజీ తరువాయి..)

తృణమూల్ కాంగ్రెస్ కూడా ఇండి కూటమి లోక్‌సభ అభ్యర్థి కె.సురేష్‌కు, మద్దతునిచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఎంపిక సమయంలో తమను సంప్రదించలేదని మమతా దీదీ అప్పుడే అసంతృప్తిరాగం అందుకున్నారు. ఇక బీజేపీతో మొహమాటంతోనో.. కేసుల భయం ఉన్న కారణాలతోనో మరికొన్ని ప్రాంతీయ పార్టీలు అసలు ఓటింగ్‌కు దూరమయ్యే అవకాశాలూ లేకపోలేదు. ఏ లెక్కప్రకారం చూసినా , ఎన్డీఏ అభ్యర్థి విజయం నల్లేరుపై నడకేనన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ.

అయినా సరే.. నలుగురు ఎంపీలున్న వైసీపీ, ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థికి మద్దతునివ్వాలని నిర్ణయించడం, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే ఆ మేరకు బీజేపీ వ్యూహబృందమే జగన్‌ను మద్దతు కోరిందా? లేక కేసుల రక్షణ, ఏపీలో తన రాజకీయ భవిష్యత్తు కోసం మద్దతు ఇస్తున్నారా? అన్నది చూడాలి. కారణం ఏదైనా వైసీపీ మద్దతు ప్రకటిస్తే దాన్ని బీజేపీ స్వీకరిస్తుందా? లేదా? 4 స్థానాలున్న వైసీపీ కావాలా? 16 స్థానాలున్న టీడీపీ అవసరమా? అన్నదే ఇప్పుడు బీజేపీ ముందున్న ప్రశ్న. రేపటి మిత్రధర్మం- మిత్రబేధానికి ఇదో అగ్నిపరీక్ష.

సాధారణంగా అయితే.. ఎన్డీయే భాగస్వామితో పాటు, కేంద్రమంత్రివర్గంలో ఉన్న టీడీపీ అనుమతి తీసుకోవడం బీజేపీ మిత్రధర్మం. ఆ మేరకు తన కు జగన్ పంపిన ఆఫర్‌ను టీడీపీ నాయకత్వానికి సమాచారం ఇచ్చి, ఆ పార్టీ అభిప్రాయం తీసుకోవలసి ఉంది. కానీ బీజేపీ నాయకత్వం ఆ పనిచేసినట్లు లేదన్నది పార్టీ వర్గాల సమాచారం.

నిజానికి స్పీకర్ పదవి తనకు కావాలని టీడీపీ పట్టుపడితే, ఇవ్వక తప్పని పరిస్థితి. కానీ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, బీజేపీని ఇబ్బందిపెట్టడం ఇష్టం లేక ఆ పదవిపై దృష్టి సారించలేదు. ఇది ఒకరకంగా బాబు బీజేపీకి పెద్ద మేలు చేసినట్లే. ఎందుకంటే అటు 'ఇండి'కూటమి.. స్పీకర్ పదవికి టీడీపీ పోటీ పెడితే, మద్దతునిస్తామని ప్రతిపాదించడాన్ని విస్మరించకూడదు.

రేపటి ఎన్నికలో ఒకవేళ బీజేపీ నాయకత్వం.. అవస రార్ధం వైసీపీ మద్దతు తీసుకుంటే, ఏపీలో తదనంతర రాజ కీయ పరిణామాలు సవ్యంగా ఉండవన్నది, మెడమీద తల ఉన్న ఎవరికైనా అర్ధమవుతుంది. ఒకవైపు ఎన్డీయే భాగ స్వామిగా అటు కేంద్రంలో టీడీపీని తీసుకున్న బీజేపీ.. అదే మిత్రధర్మంతో బీజేపీకి మంత్రివర్గంలో టీడీపీ చోటిచ్చింది. ఈ పరిస్థితిలో బీజేపీ నాయకత్వం వైసీపీ మద్దతు తీసుకుంటే.. ఇకపై రాష్ట్రంలో మిత్రబేధం అనివార్యమవుతుంది.

ఒకవేళ వైసీపీ మద్దతు తీసుకుంటే.. బీజేపీ మళ్లీ ఏపీలో డబుల్‌గేమ్ మొదలుపెట్టిందని అనుమానించక తప్పదు. అంటే టీడీపీ కావాలి. వైసీపీ కావాలనే ద్వంద్వ వైఖరి అన్నమాట. ఇప్పుడు ఎన్డీయే టీడీపీలో చేరిన తర్వాత కూడా బీజేపీ-వైసీపీ అదే వ్యూహం అమలుచేస్తే మాత్రం, రాష్ట్రంలో చిక్కులు తప్పవని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. రాజ్యసభలో కూడా వైసీపీ బలం బీజేపీకి అవసరం. టీడీపీ రాజ్యసభలో ఇంకా ఖాతా తెరవలేదు. కాబట్టి వైసీపీ మద్దతు బీజేపీకి అనివార్యం.

ఇప్పటివరకూలోక్‌సభ-రాజ్యసభలో కేంద్రం ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకూ వైసీపీ మద్దతునిచ్చింది. రాష్ట్రపతి-ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతునిచ్చింది. టీడీపీ కూడా మద్దతు నిచ్చినప్పటికీ.. అది అప్పుడు, ఎన్డీయే భాగస్వామి కాదన్నది విస్మరించకూడదు. అలాగని వైసీపీ కూడా ఎన్డీయే లో లేదు.

అసలు ఎన్డీయే అభ్యర్థికి మద్దతునిస్తున్నట్లు వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి ప్రకటించిన వెంటనే, మిత్రధర్మం ప్రకారం బీజేపీ స్పందించాల్సి ఉంది. తమకు వైసీపీ మద్దతు అవసరం లేదని, ఎన్డీయే భాగస్వామి టీడీపీ మాత్రమే తమకు మిత్రపక్షమని, నిర్మొహమాటంగా పత్రికా ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. అలాంటి ప్రకటన చేస్తే టీడీపీలో కూడా అనుమానాలకు ఆస్కారం ఉండదు.

కానీ ఇంతవరకూ బీజేపీ నాయకత్వం అలాంటి ప్రకటన చేయలేదంటే.. వైసీపీని రారమ్మని ఆహ్వానిస్తున్నట్లే లెక్క. ఇది టీడీపీ శ్రేణులను సహజంగా అసంతృప్తి-ఆగ్రహానికి గురిచేసే పరిణామమే. నిజానికి సుబ్బారెడ్డి ప్రకటన వెంటనే టీడీపీ సీనియర్లు బీజేపీ డబుల్‌గేమ్‌పై మండిపడుతున్నారు. బీజేపీని నమ్మవద్దని, అసలు ఆ పార్టీతో పొత్తే వద్దని ఎన్నికల ముందు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

తాజా పరిణామాలను టీడీపీ నాయకత్వం, ఎంపీలు నిశి తంగా పరిశీలించక తప్పని పరిస్థితి. ఒకవేళ బీజేపీ నాయ కత్వం వైసీపీ మద్దతు స్వీకరిస్తే ఎలా స్పందించాలి? తన రాజకీయ ప్రత్యర్థి మద్దతు బీజేపీ తీసుకుంటే, టీడీపీ శ్రేణుల మనోభావాలు ఎలా ఉంటాయి? బీజేపీని భవిష్యత్తులో నమ్మవచ్చా లేదా అన్న సందేహానికి, లోక్‌సభ స్పీకర్ ఎన్నిక పరీక్షగా పెట్టుకుంటుందా? లేక 'ఎన్డీయే అవసరార్ధం కోసం తీసుకున్న నిర్ణయమ'ని పెద్దమనసుతో, 'కార్యకర్తల మనో భావాలు త్యాగం' చేస్తుందా? చూడాలి.

# రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటిపేజీ తరువాయి..)

మ్యాచింగ్ ద్వారా వచ్చే పథకాలు, నిధులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు తెలిపారు.

పంటల బీమాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు. రాబోయే సీజన్‌కు పంటల భీమాకు సంబంధించి పిలవాల్సిన టెండర్లపై చర్చించారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వ్యవ సాయ కళాశాలలు, ఇప్పటికీ కళాశాలలు లేని జిల్లాల వివ రాలను డిప్యూటీ సీఎం సమావేశంలో తీసుకున్నారు. సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలపై ఆరా తీశారు.

వ్యవసాయ కళాశాలలో విత్తన అభివృద్ధి తీరుపై చర్చించారు. రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం.. అయితే వ్యవసాయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పైన దృష్టి సారించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే ఉత్పత్తుల పెరిగి రాష్ట్ర ఖజానాకు, రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని తెలిపారు.

రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం సమకూర్చే రంగాలు.. ప్రభుత్వం తదితర రంగాలపై చేస్తున్న ఖర్చులను డిప్యూటీ సీఎం అధికారుల ద్వారా విచారించారు. ఇక రైతు భరోసా కు సంబంధించి రైతుల అభిప్రాయం ఎలా ఉంది, ఏ విధంగా ముందుకు పోతే మంచిది అనే విషయాలను రైతుల ద్వారానే తెలుసుకుంటే మంచిదని .. రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయ సేకరణ చేసి రైతులను భాగస్వాములను చేయాలని, అందులో మంత్రులు కూడా పాల్గొంటే కార్యక్రమం మరింత ప్రయోజనాత్మకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

డ్రిప్ ఇరిగేషన్ కు నిధులు కేటాయిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు అభిప్రాయం వ్యక్తపరి చారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలకు ఇప్పటివరకు చేస్తున్న ఖర్చు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రాబోయే రోజుల్లో పెరుగుతున్న బడ్జెట్ పై సమీక్ష చేశారు. ఆయిల్ ఫామ్ సాగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలపై చర్చించారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న నేతన్న చేయూత, నేతన్న బీమా పథకాలు ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర విభజన తర్వాత చేనేత కార్మికుల జీవితాల్లో వచ్చిన మార్పులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను విచారించారు.

సిరిసిల్ల కో-ఆపరేటివ్ సొసైటీ, టెక్స్ టైల్ వ్యాపారస్తులు ప్రభుత్వం నుంచి ఏ పద్ధతిలో ప్రయోజనం పొందుతున్నారు తదితర వివరాల ను అధికారులు సమావేశంలో వివరించారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

వ్యవస్థలకు మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు.

మంగళవారం మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పవన్ కళ్యాణ్ కి నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న ఉపముఖ్యమంత్రి వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

### వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బ తీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తాం

వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బ తీశారనేది... వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విష యాలను, కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందు పెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి అహర్నిశలు కృషి చేస్తాను. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నాను. వ్యవస్థ మొత్తం అద్భుతంగా పని చేసేలా ముందుకు తీసుకెళ్తాను.

సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవు తాయో గత ప్రభుత్వ పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియ జేశారు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు, అవి పూర్తిగా ప్రజల కోసం పని చేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దాం. ఉద్యోగులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ, సాధక బాధకాలను అర్థం చేసుకుంటూ పునరుత్తేజం కలిగించేలా పాలన ఉంటుంది.

### వింటాను... ఆలోచిస్తాను... పరిష్కారం చూపుతా

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం. వారికి నేను ప్రత్యేకంగా గౌరవం ఇస్తాను. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే. మీ సమస్యలన్నీ నాకు తెలుసు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంత కష్టమో కూడా అర్థం చేసుకోగలను. నేను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను. ఉద్యోగుల వేదన వింటాను.

వారి సూచనలను స్వీకరిస్తాను. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తాను. అప్పటికప్పుడు పూర్తి చేసే సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తాను. ఓ సగటు సాధారణ మధ్య తరగతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం నుంచి వచ్చిన స్థాయిని నేను ఎప్పుడు మరిచిపోను. మీ కష్టాలు అన్ని నాకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొనే కష్టాలను నా కుటుంబంలోని కష్టాలుగానే చూస్తాను.

### గత ప్రభుత్వం మిమ్మల్ని భయపెట్టింది.. మేము మిమ్మల్ని అర్థం చేసుకుంటాం

పెను తుపాను తర్వాత మళ్లీ ఇంటిని చక్కదిద్దుకోవాలి. రాష్ట్రానికి అలాంటి సమయం ఇది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పాలకులు, ఉద్యోగులు పని చేసి వ్యవస్థలను నిలబెట్టాలి. ప్రజలకు పూర్తిస్థాయిలో వాటి సేవలు అందాలి. దీనికి ఏం చేద్దాం అనేది మీరు చెప్పండి. ఈ క్రతువులో మీ సమస్యలు ఉంటే వాటిని మాకు తెలియజేయండి. వ్యవస్థలతో పాటు ఉద్యోగుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను.

ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యను వివరించడమే కాదు. దానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కూడా సూచించండి. దానిపై తగిన సహేతుకమైన నిర్ణయం మేము తీసుకుంటాం. ప్రభుత్వ వెన్నెముక ఉద్యోగులే. వారిని నిర్లక్ష్యం చేసే వ్యక్తిని కాదు. చిన్న చూపు చూసే వ్యక్తిని అంతకంటే కాదు. మీ సమస్య నా సమస్యగా భావిస్తాను. మీ సమస్యలన్నీ వినగలిగే శక్తి పూర్తిస్థాయిలో ఉన్న వాడిని.

### కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్‌లను గత ప్రభుత్వం ఇవ్వలేదు

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్ట పోయింది. ఇప్పటికీ ఆర్థికంగా వణుకుతూనే ఉంది. ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి గాడిన పడాలి. దీనికి పాలకులు, ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయం అవసరం. రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు బలమైన అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం మళ్లీ గాడిన పడుతుంది. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి అందే పథకాలకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వకుండా, వాటి ప్రతిఫలాలు ప్రజలకు దక్కకుండా చేశారు.

15వ ఆర్థిక సంఘంకు సంబంధించి దాదాపు రూ. 1600 కోట్లు రావాల్సి ఉంది. జలజీవన్ మిషన్ వంటి గొప్ప పథకాలకు సరైన మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వాటి ఫలాలు అందలేదు. వాటన్నింటినీ సరిదిద్దాల్సిన అవసరం ఉంది. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో వాడుకుంటే రాష్ట్రానికి చాలా మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, భద్రత దృష్టిలో ఉంచుకొని పనిచేయాలి.

ఉద్యోగులకు జీతాలు పెంచడం మాట దేవుడెరుగు. ఒకటో తేదీన జీతాలు వస్తేచాలు అనే స్థితికి గత ప్రభుత్వం తీసుకెళ్లింది. అలాంటి పరిస్థితులు మళ్లీ ఉత్పన్నం కాకుండా కూటమి ప్రభుత్వం పాలనను ముందుకు తీసుకెళ్తుంది.

దీనికి ఉద్యోగుల అందరి సహాయసహకారాలు కావాలి. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ఉద్యోగులంతా ఐక్యత పనిచేసి పాలనను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఉద్యోగ సంఘాల నుంచి అందిన వినతులు

**ఉద్యోగ సంఘాలను సైతం గత ప్రభుత్వం భయపెట్టింది. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి తెచ్చారు. జీపీఎఫ్ నిధులు మళ్లించేశారు. ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలి. విశ్రాంత ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందాలి. జీపీఎఫ్ లోన్లు, సరండర్ లీవ్ ల వేతనాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ అందాలి. 12వ పీఆర్సీ కమిషనర్ తోపాటు తగినంత సిబ్బందిని వెంటనే నియమించాలి. పెండింగ్‌లో ఉన్న డీఏ ఎరియర్స్ చెల్లించాలి.**

**- ఏపీ జేఏసీ అమరావతి**

కొత్త జిల్లాలకు సంబంధించి డీఎల్పీఓ పోస్టులను ప్రతి జిల్లాకు పూర్తి స్థాయిలో ఇవ్వాలని, పంచాయతీ డివిజినల్ అధికారి లేదా దానికి తగిన హోదా కలిగిన అధికారులతో వాటిని భర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ అండ్ డివిజినల్ పంచాయత్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి సభ్యులు కోరారు.

ఎంపీడీవో పదోన్నతుల్లో సూపరిండెంట్ లకు తగిన విధంగా న్యాయం చేయాలని 34 శాతం కోటాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పవన్ కళ్యాణ్ ని కోరారు.

గతంలో మేజర్ గ్రామపంచాయతీల అధికారులను కార్యనిర్వాహణ అధికారిగా (ఈవో)గా పిలిచేవారు. 2002 తర్వాత ఆ హోదాను తొలగించి పంచాయతీ సెక్రటరీగా చేశారు. ఒక పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 6 నుంచి గ్రేడ్ 1 వరకు రావడానికి 15 నుంచి 20 ఏళ్లు పడుతుంది. అదే పేరుతో పని చేయడం వల్ల ఉద్యోగుల్లో నిరాశ వ్యక్తమవుతోందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఈ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ ఈ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్ అసోసియేషన్ కోరింది.

2018-19 సంవత్సరాల్లో భారీగా గ్రామాల్లో, మున్సి పాలిటీల్లో ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని, వాటి బిల్లులు ఇప్పటికీ అందకపోవడం కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో ఇబ్బంది పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసిన విధంగా 23 శాతం పీఆర్సీ జీతాల పెంపుదల చేయాలని, కొన్ని క్యాడర్ల సిబ్బందికి గ్రేడ్స్ ఫిక్సేషన్‌పై ప్రభుత్వం పంపిన కమిటీ రిపోర్టు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కోరారు.

# తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా..

(మొదటిపేజీ తరువాయి..)

కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను కలిసి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో తొలి రోజైన సోమవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ఎలివేటెడ్ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల బదలాయించాలని కోరారు.

నాడు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ మంత్రి పలు ప్రాంతాల్లో భూముల బదలాయింపునకు అంగీకరించడంతో నగరంలో పలు ఎలివేటెడ్ కారిడర్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుత పర్యటనలో మరో 2,450 ఎకరాల భూముల బదలాయింపు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు.

ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి దక్కితే నగరంలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సుగమమవుతుంది. అనంతరం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)-పీఎంఏవై (యూ) కింద కేంద్రం ఇళ్లను మంజూరు చేస్తున్నందున, తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పీఎంఏవై (యూ) కింద గ్రాంటుగా తెలంగాణకు రావల్సిన రూ.784,88 కోట్ల బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

### మూసీ రివర్ ఫ్రంట్... మెట్రో రైలు..

హైదరాబాద్ నగరానికి ఒకనాడు జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. మూసీ కాలుష్యంతో నగరంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళనను





ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్‌కు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే లండన్‌లో థేమ్స్ నది రివర్ ఫ్రంట్‌ను పరిశీలించారు.

మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానికులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దుతామని, ఇందుకు సహకరించాలని కోరారు. నగరంలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. పాతబస్తీ మీదుగా మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో ఆయన చర్చించారు. ఈవిషయంలో తమకు చేయూతనివ్వాలని కోరారు.

### వరంగల్.. కరీంనగర్ సమస్యలపైనా...

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని పొడిగించాలని కేంద్ర మంత్రిని కోరారు.

### ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రాబట్టేందుకు కృషి....

తెలంగాణలో ప్రజారోగ్య రంగంపై తమ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రెండో రోజైన మంగళవారం కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

### లోక్‌సభలో....

లోక్‌సభలో మంగళవారం జరిగిన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి గెలుపొందినా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా లోక్‌సభలో పోరాడాలని ఎంపీలకు సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు వేరు, రాష్ట్ర ప్రయోజనాలు వేరు అనే గుర్తించి ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు పార్లమెంట్‌ను వేదికగా చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు.

3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024

# పోలీసుల ఓవరాక్షన్

- నాగబాబుకు పోలీసు 'వందనం'
- సోషల్‌మీడియాలో విమర్శల వెల్లువ
- ఏ హెూదా ఉందని శల్యూట్ కొట్టారంటూ విమర్శల వర్షం
- వారిపై చర్యలు తీసుకుంటారా అంటూ ప్రశ్నలు
- నాగబాబును మాత్రం విమర్శించని వైనం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆయన ఎమ్మెల్యే కాదు. ఎంపీ కాదు. అలాగని జడ్పీ చైర్మన్ కాదు. పోనీ జడ్పీటీసీనో, సర్పంచ్ కూడా కాదు. జస్ట్. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోదరుడు. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. అంతే! అంతకుమించి ఆయనకు ఎలాంటి ప్రొటోకాల్ లేదు. ఆ ప్రకారంగా ఆయనకు ఎలాంటి హెూదా లేదని అర్ధమవుతూనే ఉంది.

మరి అలాంటి సాధారణ వ్యక్తికి.. పోలీసులు అత్యుత్సాహంతో ఎలా శల్యూట్ కొట్టినట్లు? పోలీసులంతా కట్టకట్టుకుని ఆయన దగ్గరకు వెళ్లి ఎందుకు వందనం చేసినట్లు? పోలీసులు ఇలాగే అందరి మంత్రుల సోదరులకు వందనం చేస్తారా? మరి ఆ ఓవరాక్షన్ చేసిన పోలీసులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారా? లేదా?.. ఇదీ ఇప్పుడు సోషల్‌మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శల వర్షం.

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేనాధిపతి పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా హెూదాలో పనిచేస్తున్నారు. ఇటీవలి పిఠాపురం అసెంబ్లీ ఎన్నికల్లో తమ్ముడి కోసం అంతా తానై పనిచేశారు. అంతవరకూ బాగానే ఉంది. తర్వాత పవన్‌కల్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి వచ్చింది. అది కూడా ఓకే.

సహజంగా తమ జిల్లా, నియోజవర్గం, డివిజన్‌కు చెందిన ఎమ్మెల్యేలకు.. లేదా మంత్రి పదవులొచ్చిన ఎమ్మెల్యేల వద్దకు పోలీసులు వెళుతుంటారు. కొందరు మంచి పోస్టింగుల కోసమో.. ఇంకొందరు తమను అక్కడే కొనసాగించాలనో వినతులిస్తుంటారు. ఇంకొందరు తెలివైన పోలీసులు.. కులం పులిహెూర కలిపి, సదరు మంత్రులకు దగ్గరయేందుకు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ప్రదర్శిస్తుంటారు. ఇది కొన్ని దశాబ్దాలుగా చూస్తున్న దృశ్యాలే.

అయితే అసలు ఎలాంటి హెూదా లేని నాగబాబు వద్దకు పోలీసులు కట్టకట్టుకుని వెళ్లి, ఆయనకు సెల్యూట్ కొట్టి బోకే-శాలువాలతో సత్కరించడమే సోషల్‌మీడియా విమర్శలకు కారణమయింది. నిజానికి ప్రైవేటు వ్యక్తుల



వద్దకు పోలీసులు డ్రెస్సుతో వెళ్లకూడదు. సెల్యూట్ అసలు కొట్టకూడదు. పోలీసు శాఖలో ఇవన్నీ క్రమశిక్షణా రాహిత్యమే అవుతుంది. ఇందులో నాగబాబు తప్పేమీ లేదు. ఆయనను ప్రసన్నం చేసుకునే పోలీసుల అత్యుత్సాహమే విమర్శల పాలవుతోంది.

నాగబాబును పోలీసులు డ్రెస్సులో వెళ్లి సన్మానించే ఫొటోలు, సోషల్‌మీడియాలో రచ్చ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు ఘాటుగా ప్రశ్నాస్త్రాలు సంధించి, పోలీసుశాఖను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. 'అసలు నాగబాబు ఎవరు? ఎమ్మెల్యేనే? ఎంపీనా? ఎస్పీనా? డీఐజీనా'.. ' ఈ విధేయత-అత్యుత్సాహం ప్రజల ముందు ప్రదర్శిస్తే బాగుంటుంది కదా?'..

'నాగబాబుకు ఏం హెూదా ఉందని శల్యూట్ కొట్టి సన్మానం చేశారు? అలా అందరి ఇళ్లకు వెళ్లి సన్మానిస్తారా?'.. 'పోలీసుశాఖలో ఇలాంటి ఓవరాక్షన్ చేసిన వారిపై ఏం చర్యలు తీసుకుంటారో చూద్దాం'.. 'చర్యలు తీసుకుంటారా? లేక పవన్‌తో గొడవెందుకని వదిలేస్తారా'?.. అంటూ నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయినా ఈ వ్యవహారంలో ఎవరూ నాగబాబును తప్పుపట్టకపోవడమే విశేషం. పైగా.. పోలీసులు వచ్చి సన్మానిస్తే ఆయన మాత్రం ఏం చేస్తారంటున్నారు.

# నా భూమి కబ్జాచేసి పార్టీ ఆఫీసు కడుతున్నారు

## మాజీ మంత్రి అనిల్‌పై పోలీసులకు మహిళ ఫిర్యాదు

నెల్లూరు,మహానాడు: వైకాపాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌పై ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన స్థలం కబ్జా చేశారని ఆరోపిస్తూ కౌసర్ జాన్ చిన్నబజార్ సీఐకు ఫిర్యాదు అంద జేశారు. నెల్లూరు భగత్‌సింగ్ కాలనీలోని తమ స్థలంలో వైకాపా ఆఫీసు కడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఈ విషయంలో న్యాయం చేయాలని ఏడాదిగా పోరాటం చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. 2002లో తన భర్త కొన్న స్థలంలో 2.8 ఎకరాలు ఆక్రమించారని తెలిపారు. అధికారులు దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# హనుమ విహారికి ఆంధ్రా స్వాగతం

- రాజకీయాలకు బలైన క్రికెటర్ విహారికి దన్నుగా నిలిచాం
- విహారికి పూర్తి న్యాయం చేస్తాం
- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్

విజయవాడ,మహానాడు: మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా అవమానకర రీతిలో ఆంధ్రా క్రికెట్ జట్టు కెప్టెన్సీని వదులుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్, తెలుగు తేజం హనుమ విహారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశేష గౌరవంతో తిరిగి స్వాగతం పలుకుతున్నది. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ప్రాథమిక సూత్రాన్ని కూడా మర్చిపోయి ప్రవర్తించిన వారిని ప్రజలు తిరస్కరించారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడైన పి.శరత్ చంద్రారెడ్డిని ఏపీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమించుకోవడంతో గత ప్రభుత్వం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో 'రాజకీయ క్రీడ' మొదలుపెట్టింది. తమ పార్టీ నాయకుడి కుమారుడు, జట్టులో 17వ ఆటగాడు అయిన కుంట్రపాకం పృధ్వీరాజ్‌ను ప్రోత్సహించేందుకు అసమాన ప్రతిభాపాటవాలు ఉన్న హనుమ విహారి లాంటి క్రికెటర్ ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తీవ్రంగా వేధించింది, అవమానించింది.

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రవర్తించిన తీరుతో విసిగిపోయిన హనుమ విహారి కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు , జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , నేను స్పందించి, హనుమ విహారికి అండగా ఉన్న విషయం మీకు తెలిసిందే. WeStandWithHanuma పేరుతో సోషల్ మీడియాలో విశేష స్పందన వచ్చింది కూడా. క్రికెట్ అభిమానులు ఎందరో హనుమ విహారికి సంఘీభావం తెలిపారు.

హనుమ విహారి తన క్రికెట్ అనుభవాన్ని ఇతరులకు



నేర్పేందుకు కూడా ఆనాటి వ్యవస్థ అడ్డుపడింది. దేశంలోని ఇతర రాష్ట్రాల క్రికెట్ జట్టుకు నేతృత్వం వహించేలా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు నిరాకరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభంజనం చూసిన తర్వాతే హనుమ విహారికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చారంటే ఏ స్థాయిలో కక్షపూరితంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు.

రాజకీయాలకు అతీతంగా క్రీడలను ప్రోత్సహించడంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుంటుంది. అన్ని ఆటల్లో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం. క్రికెటర్ హనుమ విహారికి పూర్తి న్యాయం చేసేందుకు మాట ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉంది.



ఆంధ్రప్రదేశ్ నూతన ఉప ముఖ్యమంత్రి, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి & గ్రామీణ నీటి సరఫరా మరియు పర్యావరణం, అటవీ, సైన్స్ & టెక్నాలజీకి సంబంధించిన మంత్రి పవన్ కళ్యాణ్‌ని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపికి తోకలా రేవంత్

- వైఎస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించలేదా?
- జీవన్ రెడ్డి మాట మీద నిలబడాలి
- మోదీ విధానాలను రేవంత్ ఫాలో అవుతున్నాడు
- కెసిఆర్ మల్లె పూవులా బయటకు వస్తారు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



హైదరాబాద్, మహానాడు: మా పార్టీ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి కాంగ్రెస్ లో చేరారు. వారి సభ్యత్వం రద్దు కావాల్సి ఉంది. వారిపై పిటిషన్ ఇవ్వాలని స్పీకర్ ను సమయం కోరాం. ఈ రోజు లేదా రేపు సమయమిస్తానని స్పీకర్ చెప్పారు. గతంలో పార్టీ మారిన ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు వీరిద్దరి సభ్యత్వాలు రద్దు కావాలి.

స్పీకర్ సమయం ఇస్తారని భావిస్తున్నాం. పాంచ్ న్యాయ్ తీర్మానం ప్రకారం ఫిరాయింపులు ప్రోత్సహించవద్దని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెబుతున్నారు. రాహుల్ బిజెపిపై దాడి చేస్తుంటే ఇక్కడ రేవంత్ బిజెపికి తోకలా వ్యవహరిస్తున్నాడు. మోదీ విధానాలను రేవంత్ ఫాలో అవుతున్నాడు.

జీవన్ రెడ్డి మాట మీద నిలబడాలి. మేము ఏ ఒక్కరిని వదిలిపెట్టం. ప్రజల ముందు దోషిగా నిలబెడతం.స్పీకర్ న్యాయంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం. రేవంత్ భయంలో ఉన్నాడు. కాంగ్రెస్ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. పదవిని కాపాడుకోవటానికి ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ.

రాజశేఖర్ రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించలేదా? మా నాయకుణ్ణి మేము రోజు కలుస్తున్నం. హైకోర్టు తీర్పు తర్వాతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మా పార్టీలోకి రావచ్చు. కమిషన్ విచారణ వద్దనటం లేదు..జస్టిస్ నరసింహ రెడ్డిని తప్పించాలని కోరుతున్నాం. విచారణలో అన్ని తేటతెల్లం అవు తాయి. కెసిఆర్ మల్లె పూవులా బయటకు వస్తారు.

# తడిబట్టలతో ప్రమాణం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- పొన్నం.. దమ్ముంటూ నువ్వూ ప్రమాణం చేయ్
- ఫ్లైయాష్‌తో సంబంధం లేదని తడిబట్టలతో ప్రమాణం చేయ్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సెంటిమెంట్ సవాల్

హుజురాబాద్,మహానాడు: తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని హుజరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. ఈరోజు చెల్పూరు ఆంజనే యస్వామి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాళ్లు విసురుకోగా.... లాండ్ అండ్ ఆర్డర్ సమస్య కారణంగా పోలీసులు కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధం చేశారు. దీంతో తన ఇంట్లోనే తడిబట్టలతో ఆంజనేయ స్వామి ఫొటోపై ప్రమాణం చేశారు. నేను ఎలాంటి అవినితీ చేయలేదని ప్రమాణం చేస్తున్నా.

పొన్నం ప్రభాకర్‌కి ఫ్లై యాష్ తో సంబంధం లేదని ప్రమా ణం



చేయాలి. దాంతో పాటు, లోడ్ లారీలను ఎందుకు ఆపడం లేదో, ఆ లోడ్ లారీల నుంచి వాటా రావడం లేదని పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. అలా ప్రమాణం చేస్తే నేనూ బహిరంగ క్షమాపణ చెబుతా అంటూ మీడియా సాక్షిగా వెల్లడించారు.

# సమస్యలు ఒకేసారి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వలేం

- ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఉద్యోగ సంఘ నేతలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోండి
- 11వ పిఆర్సీ బకాయిలు, 2018 నుండి పెండింగు ఉన్న డిఏల బకాయిలు చెల్లించేలా చూడాలి
- ఇ.హెచ్.యస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్‌మెంటు అందేలా చూడాలి
- 12వ పిఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలి
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు ఐఆర్ వెంటనే ప్రకటించాలి
- రాష్ట్రాభివృద్ధికి ఏపిజేఏసి అమరావతి పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తాము
- ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ నాయకులు బొప్పరాజు, పలిశెట్టి
- ఉపముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ నాయకులు

అమరావతి: "గత ప్రభుత్వం హయాంలో జరిగిన 11 వ పిఆర్సి రివర్స్ పిఆర్సీగా జరిగింది. ఆ నష్టాన్ని 12 వ పిఆర్సి ద్వారా భర్తీ అవుతుందన్న ఆశతో, రాష్ట్రంలో ఉద్యోగులందరూ ఎదురుచూస్తున్నారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం హయాంలో ఆర్థికంగా జరిగిన నష్టాలను ఈ కూటమి ప్రభుత్వం ద్వారా నెరవేర్చాలి. 11వ పిఆర్సీ బకాయిలు, 2018 నుండి చెల్లించాల్సిన డిఏల బకాయిలు చెల్లించి, ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని పొగొట్టేలా చూడాల"ని మంగళవారం జెనసేన పార్టీ ఆఫీసులో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ని కలిసిన ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు,స్టేట్ అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు,స్టేట్ కోశాధికారి వి.వి.మురళికృష్టంనాయుడు కోరారు.

రాష్ట్రంలో మెజారిటీ ఉద్యోగుల కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, ఈ కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు ఉద్యోగులు పెట్టుకున్నారని చైర్మన్ బొప్పరాజు తెలిపారు. ఉద్యోగులు ప్రధానంగా కోరుకున్న అంశాలలో బకాయిలు చెల్లించాలని, ప్రతి ఉద్యోగికి ప్రతినెలా 1 వ తేదీన జీతాలు, రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్లు చెల్లించేలా చూడాలని, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని, ఎన్డీఏ మేనిఫెస్టో లో హామీ ప్రకారం ఔట్ సోర్సింగు ఉద్యోగులకు, వారికుటుంబసభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తింప జేయాలని కోరారు.

కొత్త జిల్లాలలో పనిచేసేందుకు సరిపడే సిబ్బందిని నియమించాలని, కోవిడ్ సమయంలో చనిపోయిన జిల్లా పరిషత్ టీచర్ల కుటుంబ సభ్యులకు అవసరమైతే సూపరెన్నుమరరీ పోస్టులు క్రియేట్ చేసి, కారుణ్య నియామాకాలు తక్షణమే కల్పించాలని,



ఇ.హెచ్.యస్ ద్వారా ఉద్యోగులందరికీ క్యాష్ లెస్ ట్రీట్ మెంటు అందించేలా చూడాలని కోరారు.

రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం చెల్లించేలా చూడాలని బొప్పరాజు విజ్ఞప్తి చేస్తూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ కి ఏపిజెఏసి అమరావతి రాష్ట్రకమిటి తరపున ఉద్యోగుల సమస్యలపై లేఖ ఇచ్చారు.

ఉద్యోగుల బాధలు,సమస్యలు వినే ఓపిక నాకుంది. మీ సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వలేం గాని, ఉద్యోగులకు ఈ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపిజేఏసి అమరావతిలో ఉన్న అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులు రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాస రావు,ఏపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, ఏపీ క్లాస్ -IV ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్. మల్లేశ్వరరావు, ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి, కోశాధికారి గంటాపావని, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య, ఎన్టీఆర్ జిల్లా జేఏసీ అమరావతి చైర్మన్ బత్తిన రామకృష్ణ, గుంటూరు జిల్లా జేఏసీ అమరావతి చైర్మన్ కే.సంగీతరావు, ఎన్టీఆర్ జిల్లా రెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ అద్యక్షడు డి.శ్రీనివాస్, ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య తధితరులు కలసి శుభాకాంక్షలు ఏపిజేఏసి అమరావతి మరియు అనుబంధ సంఘాల రాష్ట్రకమిటి నాయకులు అందరు కలసి, డిప్యూటీ సియం పవన్ కళ్యాన్ కి ఏపీ జేఏసీ అమరావతి పక్షాన చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 26, జూన్ 2024




# రామగుండంలో ఆధునిక థర్మల్ పవర్ ప్లాంట్

- సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణానికి చర్యలు
- మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలకు స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, మహానాడు:
రామగుండంలో 62.5 మెగావాట్ల ఆధునిక థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని, ఎన్నికల హామీని పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు, రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగమించేందుకు రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న హామీని పూర్తి చేయాలని వారంతా కోరగా డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు.

నిజాం కాలంలో నిర్మించిన చారిత్రాత్మకమైన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ ను తిరిగి నిర్మిస్తామన్నారు. పిట్ హెడ్ ప్లాంటును సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించేందుకు అన్ని రకాల చర్యలు చేపడతామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు



డిప్యూటీ సీఎంకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, రాజ్ ఠాగూర్ సింగ్, ఆది శ్రీనివాస్, విజయ రమణారావు తదితరులు వినతిపత్రం సమర్పించారు.



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌ని ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, సురేష్ కుమార్ షట్కర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్.

# ప్లీజ్...ప్రధాన పతిపక్షనేత హెూదా ఇవ్వండి

- మంత్రుల తర్వాత నాతో ప్రమాణం సంప్రదాయాలకు విరుద్ధం
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గుర్తింపు ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించినట్టున్నారు
- విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారు
- ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటే 10శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదు
- పార్లమెంటులోకాని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోకాని ఈ నిబంధన పాటించలేదు
- అధికారకూటమి, స్పీకర్ ఇప్పటికే నాపట్ల శతృత్వానికి ప్రదర్శిస్తున్నారు
- చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకర్ మాట్లాడిన మాటలు వీడియోల ద్వారా బయటపడ్డాయి.
- ఇలాంటి నేపథ్యంలో అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడంలేదు.
- అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షపార్టీగా గుర్తింపుతోనే ప్రజాసమస్యలను బలంగా వినిపించే అవకాశం ఉంటుంది
- ప్రతిపక్ష పార్టీగా గుర్తింపుతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్యం లభిస్తుంది
- ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని లేఖను పరిశీలించాలని కోరుతున్నా
- అసెంబ్లీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలని విజ్ఞప్తి
- వైయస్.జగన్మోహన్ రెడ్డి లేఖ

అమరావతి,మహానాడు
ఈనెల 21న అసెంబ్లీలో జరిగిన ఎమ్మెల్యేల ప్రమాణం కార్యక్రమాన్ని చూస్తే ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హెూదా నాకు ఇవ్వరనే అభిప్రాయం కలిగింది.

అసెంబ్లీ విధానం ప్రకారం ముందుగా సభా నాయకుడు, తర్వాత ప్రతిపక్ష నాయకుడు, ఆ తర్వాత మంత్రులు ప్రమాణ్వీకారం చేయాలి.

కానీ అలా జరగలేదు. సంప్రదాయాలకు విరుద్ధంగా మంత్రుల తర్వాతే నాతో ప్రమాణం చేయించారు. నాకు ప్రధాన ప్రతిక్షనాయకుడి హెూదా ఇవ్వకూడదనే నిర్ణయాన్ని మీరు ముందుగానే తీసుకున్నట్టు కనిపిస్తోంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అంటే ఎవరనే విషయాన్ని చట్టంలో స్పష్టంగా పొందుపరిచారు.

ఆంధ్రప్రదేశ్ పేమెంట్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్క్వాలిఫికేషన్ యాక్ట్ –1953 చట్టంలోని 12–Bలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అంటే ఎవరనే విషయాన్ని స్పష్టంగా నిర్వచించారు. విపక్షంలో ఉన్నపార్టీల్లో ఎవరికి ఎక్కువ సంఖ్యాబలం ఉంటే వారికి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని చట్టం చెప్తోంది.

టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ఎన్నికలకు ముందే పొత్తుపెట్టుకుని, సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం వల్ల విపక్షంలో ఉన్న ఏకైక పార్టీ వైయస్సార్కాంగ్రెస్ పార్టీ మాత్రమే. కానీ జూన్ 21న జరిగి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని చూస్తే వైయస్సార్సీపీకి ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడంలో కాని, ఆపార్టీ శాసనసభా పక్ష నాయకుడిగా నాకు ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించడంలోకాని, మీ ఉద్దేశాలేంటో బయటపడ్డాయి.

కానీ చట్టాన్ని చూస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వడంలోకాని, ఆపార్టీ శానసభా పక్షనేత అయిన నన్ను ప్రధాన ప్రతిపక్షనేతగా స్పీకర్ గుర్తించడంలో ఎలాంటి సందిగ్ధతకు తావులేదు. గౌరవ స్పీకర్ అన్న మాటలు యూట్యూబ్ ఛానళ్లలో పబ్లిష్ అయ్యాయి.

ఓడిపోయాడు కాని చావలేదు, చచ్చేవరకూ కొట్టాలి అంటూ నన్ను ఉద్దేశించి గౌరవ స్పీకర్ అన్న మాటలు ఆ వీడియోల్లో ఉన్నాయి. తద్వారా నాపై ఉన్న శత్రుత్వాన్ని స్పీకర్ రూపంలో అధికార కూటమి వ్యక్తంచేసింది.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైయస్సార్సీపీ 40శాతం



ఓట్లను సాధించింది. ప్రజా సంబంధిత అంశాలపై అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించాల్సిన బాధ్యత మాపై ఉంది. ప్రభుత్వం, స్పీకర్ శత్రుత్వ వైఖరిని ప్రదర్శిస్తున్న నేపథ్యలో మా పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇకవేళ ఇవ్వకుంటే అసెంబ్లీ కార్యకలాపాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కట్టడిచేస్తున్నట్టే అవుతుంది.

వైయస్సార్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వడం వల్ల అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడికి తగిన సమయం లభిస్తుంది. దీనివల్ల ప్రజా సంబంధిత అంశాలను సభ దృష్టికి బలంగా తీసుకురాగలుగుతారు. సభాకార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనేలా, ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్ష పార్టీగా అభిప్రాయాలను చెప్పేలా చట్టబద్ధమైన భాగస్వామ్యం ప్రధాన ప్రతిపక్ష పార్టీకి లభిస్తుంది.

ఇలాంటి పరిస్థితి లేకపోతే అసెంబ్లీలో గణనీయమైన సీట్లు సాధించిన అధికార కూటమి గొంతు మాత్రమే వినిపిస్తుంది కాని, వివిధ అంశాల్లో బలమైన చర్చలు జరిగే అవకాశం కనిపించదు. అసెంబ్లీ సీట్లలో 10శాతం సీట్లు రానందున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శానసభాపక్షానికి ప్రధాన ప్రతిపక్ష హెూదా రాదనే చర్చ జరుగుతోంది.

ఆర్టికల్–208 కింద ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నోటిపై చేసిన సభా ప్రవర్తనా నియమావళిలో పలానా సీట్లు వస్తేనే, ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలనే విషయాన్ని ఎక్కడా చెప్పలేదన్న విషయాన్ని మీ ముందుకు తెస్తున్నాను.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా ఎక్కడా ఈ నిబంధన పాటించలేదనే అంశాన్ని గుర్తుచేస్తున్నాను. 1984లో లోక్ సభలో 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ 30 ఎంపీ సీట్లను గెలుచుకుంది. సభలో 10శాతం సీట్లు లేకపోయినప్పటికీ అప్పుడు టీడీపీకి చెందిన పర్వతనేని ఉపేంద్రను ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారు. 1994 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 294 సీట్లకు గాను కాంగ్రెస్ 26 సీట్లు మాత్రమే సాధించింది. 10 శాతం సీట్లు కాంగ్రెస్కు లేకపోయినప్పటికీ పి.జనార్దన్ రెడ్డి ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారు.. 2015లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను బీజేపీ కేవలం 3సీట్లు సాధించినప్పటికీ ఆపార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇచ్చారు.

ఈ అంశాలన్నీకూడా కేవలం ప్రజా ప్రయోజనాల రీత్యా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రజల తరఫున అసెంబ్లీలో గొంతు విప్పడానికి తగిన సమయం లభించాలనే ఉద్దేశంతో ఈలేఖ మీకు రాస్తున్నాను. అయితే ఇలాంటి పరిస్థితికి ఆస్కారం లేకుండా ఇప్పటికే అధికార కూటమి శతృత్వాన్ని ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలో నేను సభలో మాట్లాడాలనుకుంటే అది భారీ మెజార్టీ సాధించిన అధికార కూటమి దయమీద, నన్ను చచ్చేవరకూ కొట్టాలన్న స్పీకర్ గారి విచక్షణమీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం సభలో ఉన్న పార్టీల సంఖ్యాబలాలను దృష్టిలో ఉంచుకుని ఈ లేఖను పరిశీలించాలని కోరుతున్నాను.

# పదేళ్ళ సమైక్య రాష్ట్రం కంటే దారుణ సంక్షోభంలోకి చేనేతరంగాన్ని నెట్టేసిన బిఆర్ఎస్

- ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు డబ్బులు చెల్లించకుండా వాళ్ళ బతుకులు బుగ్గిపాలు చేసిన బిఆర్ఎస్
- గతంకంటే ఎక్కువగా నేతన్నలకు చేతినిండా ఆర్డర్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను చెల్లింపు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- శాశ్వతంగా నేతన్నల జీవన ప్రమాణాల పెరుగుదలకు ప్రణాళికల దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు
- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది
- జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,మహానాడు:
మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖ దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉందని, గత పదేళ్ళలో చేనేత రంగాన్ని అన్నిస్థాయిలలో అస్తవ్యస్తం చేసి, స్వంత లాభాలకు వాడుకుని ఇప్పుడు లేఖ పేరిట రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేనేత కార్మికులను పట్టించు కోలేదని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత కార్మికుల దీర్ఘకాలిక లబ్ధిచేకూరే పథకాల కోసం చర్యలు తీసుకుంటుందని గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

గత ప్రభుత్వం 2018లో పవర్ లూమ్ కార్మికులకు ఇన్‌పుట్ సబ్సిడీ లింక్డ్ వేతనాల పరిహార పథకం (10% yarn subsidy) అనే పథకాన్ని ప్రవేశపెట్టి, నిధులు విడుదల చేయని విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చాక నేటి వరకు 33.23 కోట్ల రూపాయల నిధులను నేత కార్మికులకు 10% యార్న్ సబ్సిడీ రూపంలో టెస్కో నిధుల నుండి విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పద్ధతి ప్రకారం అసలైన నేత కార్మికులకు లబ్ధి చేకురేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. మరమగ్గాల మరియు చేనేత మగ్గాల ఆధునీకరణకు బీసీ వెల్ఫేర్ శాఖ ద్వారా 2024–25 సంవత్సరానికి కేటాయించ బడిన 400 కోట్ల బడ్జెట్ వినియోగించుటకు ముఖ్యమంత్రి అంగీకరించినట్లు తెలిపారు.

అంతేకాకుండా అన్ని ప్రభుత్వశాఖల వారు టెస్కో ద్వారా వస్త్రములను కొనుగోలు చేయుటకు GO.Ms.No.1, dt.11.03.2024 ద్వారా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఇట్టి ఆదేశముల ప్రకారం టెస్కో నుండి non availability certificate లేకుండా ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేటు మార్కెట్ ద్వారా వస్త్రములను కొనుగోలు చేయకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనివలన వివిధ ప్రభుత్వ శాఖల నుండి సుమారుగా 255.27 కోట్ల విలువైన ఆర్డర్లు టెస్కోకు వస్త్ర సరఫరా కోసము రావడం జరిగిందని, అట్టి వస్త్ర ఉత్పత్తి గావించుటకు ఆర్డర్స్ ఇవ్వటం జరిగిందని మంత్రి తెలిపారు.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలోని మొత్తం ప్రాథమిక చేనేత సహకార సంఘాల సభ్యులకు పని కల్పించుటకు, నేటివరకు సుమారుగా 53 కోట్ల విలువైన వస్త్రములను కొనుగోలు చేయడమైనదని, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములలో సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసి సభ్యులందరికీ పని కలిపించుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

డిసెంబర్ 2023 నుండి కొనుగోలు చేసిన వస్త్రములకు సంబంధించి పేమెంట్లను వెంటవెంటనే విడుదల చేస్తున్నామని, సమగ్ర శిక్ష పథకం కింద యూనిఫాం సరఫరా నిమిత్తం 50 శాతం అడ్వాన్సు సుమారుగా 50 కోట్ల రూపాయలు, నూలు కొనుగోలు మరియు సైజింగ్ కొరకు విడుదల చేశామన్నారు. దీని ద్వారా నాణ్యమైన నూలు కొనుగోలు చేసి వస్త్ర ఉత్పత్తులకు సుమారుగా 20.00 కోట్లు విలువైన నూలు సరఫరా చేయటమైనది మరియు NHDC ద్వారా కొనుగోలు చేసిన నూలు ఖరీదుకు సంబంధించి 2.96 కోట్లు సంబధిత MACS / SSI Units / Sizing Unitsకు అడ్వాన్సుగా విడుదల చేయటం జరిగిందన్నారు. మా ముఖ్యమంత్రి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేనేత మరియు మరమగ్గాల కార్మికుల సంక్షేమం కొరకు రివ్యూ చేసి తాత్కాలిక ప్రయోజనం కంటే దీర్ఘ కాలికంగా లబ్ధి చేకూరేలా పథకాల రూపకల్పన కొరకు ఆదేశించారని, దీనిలో భాగంగానే నేత కార్మికుల స్వయం సమృద్ధి కొరకు నూతన పథకాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా Indian Institute of Handloom Tech nology (IIHT) ఏర్పాటు, Handloom Park పునరుద్ధరించుటకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నేత కార్మికులకు పొదుపు అలవాటు కల్పించుటకు గాను నేతన్నకు చేయూత పథకం ద్వారా నేత కార్మికులు మరియు ప్రభుత్వం 1:2 నిష్పత్తిలో, 8 శాతం కార్మికుల వేతనంలో చేసిన పొదుపునకు గాను రాష్ట్రప్రభుత్వంచే 16 శాతం నిధులు విడుదల కాబడతాయి. గత ప్రభుత్వం ఈ పథకాన్ని సెప్టెంబర్ 2021లో ప్రారంభించినప్పటికి కేవలం 60 కోట్లు మాత్రమే విడుదల చేసినారు. ఇవి కేవలం సెప్టెంబర్ 2022 వరకు మాత్రమే కార్మికుల పొదుపు ఖాతాలలోకి జమ కాబడినవి. అక్టోబర్ 2022 నుంచి బడ్జెట్ విడుదల కాకపోవడం వలన 77.80 కోట్ల రూపాయలు అక్టోబర్ 2023 వరకు గత ప్రభుత్వం ద్వారా ఇవ్వబడలేదు. గత ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవటం వలన 36,133 మంది చేనేత కార్మికుల పొదుపు ఖాతాలు నిలిచిపోయే అవకాశం ఉంది.

నేత కార్మికులకు వేతనాలలో అదనపు వెసులుబాటు కొరకు 2018 లో చేనేత మిత్ర పథకం ప్రారంభించడం జరిగింది. ఆనాటి ప్రభుత్వం రూ. 100 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. కానీ కేవలం రూ. 40 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. ఇది నేత కార్మికునికి వారి యొక్క బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేయడం జరిగినది.



ఇవి 2018 నుండి మే 2023 వరకు మాత్రమే 20,501 నేత కార్మికులకు ఇవ్వడం జరిగినది. సెప్టెంబర్ 2023 నుండి ఈ పథకంలో కొంతమార్పు చేసి ప్రతి నేత కార్మికునికి రూ. 2000, అనుబంధ కార్మికులకు రూ. 1000 చొప్పున ఇవ్వడానికి సూచించడం జరిగింది. ప్రభుత్వం నుండి జూన్ 2023 వరకు మాత్రమే నిధులు విడుదల కాబడినవి. గత ప్రభుత్వంలో అక్టోబర్ 2023 వరకు రూ. 19 కోట్లు బకాయిలు ఉన్నవి.

గత ప్రభుత్వం నేతన్నభీమా పథకాన్ని ప్రకటించి నామ మాత్రంగా కేవలం 5 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఇంకా 16 కోట్లు బకాయిల కింద విడుదల కావాల్సి ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలోని 10,652 పిట్ లూమ్ లను ఫ్రేమ్ లూమ్ లుగా ఆధునికరించడానికి చేనేత మగ్గం పథకాన్ని 2023 నందు ప్రారంభించి నిధులను విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలులో ఉన్న 50 శాతం పవర్ సబ్సిడీ పథకాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసి 2016 సంవత్సరం నుండి 59 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా బకాయి పెట్టింది.

**చేనేత ఉత్పత్తులకు ఈ – మార్కెటింగ్ :** గతంలో మంత్రిగా పనిచేసిన ఐటి మినిస్టర్ గారే చేనేత జౌళిశాఖ మంత్రిగా ఉన్నప్పటికి చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ విషయంలో ఏ మాత్రం చొరవ చూపించకపోవటం వలన వారి హయాంలో చేనేత ఉత్పత్తులకు ఈ – మార్కెటింగ్ అమలు కాబడలేదు. మా ప్రభుత్వం ద్వారా ఈ–మార్కెటింగ్ చేయుటకు కృతనిశ్చయంతో ముందుకు సాగుతూ, చేనేత కార్మికుల ఉత్పత్తుల అమ్మకాలకు గాను వెసులుబాటు కల్పించి వారికి పూర్తి స్థాయిలో వృత్తిపై ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తున్నామని తె లిపారు.

నేతన్నలకు మేమే పని కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు నేతన్నలకు చేసిన మోసాలు మచ్చుకు కొన్ని....

1) 2023 బతుకమ్మ చీరల పథకము క్రింద టెస్కో కు చెల్లించవలసిన 351.52 కోట్లు గత ప్రభుత్వం చెల్లించలేదు, వీటిని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.100 కోట్లు విడుదల చేయనైనది.

2) సమగ్ర శిక్ష 2023–24 పథకము కింద గత ప్రభుత్వం బకాయి ఉన్న రూ. 108 కోట్లు, వీటిని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత విడుదల చేయనైనది.

3) గత ప్రభుత్వం నవంబర్ 2023 వరకు సుమారుగా 488.38 కోట్లు వివిధ ప్రభుత్వశాఖలకు సరఫరాగావించబడిన వస్త్రముల బకాయిలు టెస్కోకు చెల్లించవలసి ఉన్నది.

గత ప్రభుత్వ హయాంలోని అవినీతి, అవలంభించిన అస్తవ్యస్త విధానాల ద్వారా జరిగిన నష్టాన్ని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మీద రుద్దాలని చూస్తున్నారని మంత్రిగారు పేర్కొన్నారు. అందులో భాగంగానే బిఆర్ఎస్ నాయకులు పూటకో మాట మాట్లాడుతూ నేతన్నలను, రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించాలనుకుంటున్నారన్నారు.

కానీ రాష్ట్ర ప్రజలకు మీరు చేసిన మోసాలు అన్ని తెలుసని అందుకనే ప్రస్తుతం మీకు ఈ గతి పట్టిందని మంత్రి విమర్శించారు. మీరెన్ని అబద్దాలు చెప్పినా, ఎన్ని లేఖలు రాసిన మిమ్మల్ని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.

జనవరి 2024 నుండి ఇప్పటి వరకు సిరిసిల్లలో ఆత్మహత్య చేసుకున్న 6 మంది చేనేత కార్మికుల ఆత్మహత్యలపై విచారణ జరిపి అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు తగుచర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రిగారు తెలిపారు.

నేత కార్మికులు మరియు మరమగ్గ కార్మికులు స్వయం సమృద్ధి సాధించుట కొరకు దీర్ఘకాలికంగా లబ్ధి చేకూరే పథకాల రూపకల్పన కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. తాత్కాలికమైన రాజకీయ లబ్ధికోసం ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టదని కేవలం నేత కార్మికుల దీర్ఘకాలిక లబ్ధికోసమే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. తమ రాజకీయ పబ్బంకోసం వివిధ రాజకీయ పార్టీలు వారు లేనిపోని ఆరోపణలు చేస్తూ, నేత కార్మికుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలని లేకపోతే ప్రజాజీవితంలో వారికి గుణపాఠం తప్పదని మంత్రి పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024

# చిరుత దాడిలో మహిళ మృతి.



ప్రకాశం, మహానాడు:
ప్రకాశం జిల్లాలో కట్టెల కోసం అడవిలోకి వెళ్లిన మహిళపై చిరుతపులి దాడి చేసి చంపేసింది. నంద్యాల-గిద్దలూరు మార్గంలో ఈ ఘటన జరిగింది. మృతురాలిని పచ్చకర్లకు చెందిన మెహరున్నీసాగా గుర్తించారు. చిరుత కలకలంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని క్రికెటర్ హనుమ విహారి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా హనుమ విహారి కెరీర్, ఇటీవల ఎదుర్కొన్న సవాళ్ల గురించి చర్చించారు.



పశ్చిమ గోదావరి కలెక్టర్‌గా నియమితులైన చదలవాడ నాగరాణి మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం సాంకేతిక విద్యా శాఖ కమీషనర్‌గా ఉన్నారు.





ఎనికెపాడు నుండి తాడిగడప 100 అడుగుల రహదారి మార్గంలో ద్విచక్ర వాహనంపై పారిశుధ్య పర్యవేక్షణ చేస్తున్న కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ



## జీవన్ రెడ్డిని కోల్పోయేందుకు
# కాంగ్రెస్ సిద్ధంగా లేదు

- డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,మహానాడు:
తమ పార్టీ నాయకత్వం నిరంతరం జీవన్‌రెడ్డితో మాట్లాడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలగకుండా చూస్తాం. జీవన్ రెడ్డి మనస్తాపానికి కారణాలను అధిష్ఠానం దృష్టికి తెస్తాం. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని చక్కదిద్దేందుకు జీవన్ రెడ్డి కృషి చేశారు. జీవన్ రెడ్డిని కోల్పోయేందుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదు' అని వ్యాఖ్యానించారు.

# జగన్‌రెడ్డీ.. నీ ముందు కిమ్ కూడా దిగదుడుపే

- గంటా శ్రీనివాస్
- జిల్లాల్లో నిర్మిస్తున్న వైసీపీ కార్యాలయాలను ఉద్దేశించి గంటా వ్యాఖ్యలు
- కిమ్ కూడా జగన్ అంత విలాసంగా జీవించి ఉండరని ఎద్దేవా
- 986 మందితో భద్రతా ఏర్పాట్లు దేనికోసమని ప్రశ్న
- 30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకుని మళ్లీ భద్రత ఎందుకని నిలదీత
- ఇంత అభద్రత మధ్య ఎందుకు జీవించాల్సి వచ్చిందో ఆ పెరుమాళ్లకే ఎరుకని ఎద్దేవా



విశాఖపట్నం,మహానాడు:
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జిల్లాల్లో నిర్మిస్తున్న వైసీపీ కార్యాలయాలను ఉద్దేశించి తాజాగా ఆయన ఎక్స్‌లో స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన జీవితం గడిపే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కూడా జగన్ అంత విలాసవంతమైన జీవితం గడిపి ఉండరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్‌పై పలు ప్రశ్నలతో విరుచుకుపడ్డారు.

దేశంలో ఎవరికీ లేని స్థాయిలో సెక్యూరిటీ ఎందుకు పెట్టుకున్నారని జగన్‌ను ప్రశ్నించారు. చివరికి ప్రధానమంత్రి, రాష్ట్రపతికి మించిన స్థాయిలో జగన్ తన ప్యాలెస్‌ల వద్ద వందలమందితో భద్రతా వలయం ఏర్పాటు చేసుకున్నారని ధ్వజమెత్తారు. ప్యాలెస్‌ల వద్ద 986 మందితో నిరంతర భద్రతా ఏర్పాటు దేనికోసమని ప్రశ్నించారు.

తాడేపల్లి ప్యాలెస్ వద్ద స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ నుంచి 379 మంది, ఇతర విభాగాల నుంచి 439 మంది, అలైడ్ విధుల కోసం 116 మంది కలిపి 934 మందితో భద్రత ఎందుకు ఏర్పాటు చేసుకున్నట్టని నిలదీశారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్ ప్యాలెస్ వద్ద 9 మంది, ఇడుపులపాయ ప్యాలెస్ వద్ద 33 మంది, పులివెందుల నివాసం వద్ద 10 మందితో భద్రత ఎందుకని నిలదీశారు.

తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల 48 చోట్ల చెక్ పోస్టులు, అవుట్ పోస్టులు, పోలీస్ పికెట్లు, బ్యారికేడ్లు, 439 మందితో ప్యాలస్ నలుమూలల అడుగుకో పోలీస్ పోస్ట్, చెక్ పోస్ట్, బూమ్ బారియర్లతో భద్రత ఎందుకోసమని జగన్‌ను ప్రశ్నించారు. జగన్ భద్రత కోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా సమీపంలోని నివాసాలపై డ్రోన్లతో పర్యవేక్షణ ఎందుకోసమని ప్రశ్నించారు.

30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్న ప్యాలస్‌కు ఇద్దరు డీఎస్పీలు, ఒక అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులతో నిరంతరం భద్రతా పర్యవేక్షణ ఎందుకోసమని నిలదీశారు. జెడ్‌ప్లస్ క్యాటగిరీలో ఉన్న చంద్రబాబు సైతం ఏనాడూ ఈ స్థాయి భద్రతను ఏర్పాటు చేసుకోలేదని పోలీసులే చెవులు కొరుక్కుంటున్నారని పేర్కొంటున్నారు. ఇలాంటి వింత పోకడలు, ఇలాంటి అభద్రతా భయాల మధ్య జగన్ ఎందుకు గడపాల్సి వచ్చిందో పెరుమాళ్లకే ఎరుకని గంటా శ్రీనివాసరావు తన పోస్టులో పేర్కొన్నారు.

# 27న కానూరులో రామోజీరావు సంస్మరణ సభ

- సభపై అధికారులతో మంత్రుల సమీక్ష

అమరావతి,25 జూన్,మహానాడు:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేది గురువారం సాయంత్రం 4గం.ల నుండి రాత్రి 7గం.ల వరకు విజయవాడ సమీపంలోని కానూరు 100 అడుగుల రోడ్డు వద్ద గల ప్రాంతంలో ఈనాడు గ్రూపుల సంస్థ అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ జరగనుంది.

ఈ సంస్మరణ సభ ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ,ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర,రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్థసారథి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు తోకూడిన మంత్రుల బృందం అధికారులతో సమీక్షించింది.

ఈ సందర్భంగా వివిధ శాఖల వారీగా చేపడుతున్నఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రివర్గ సభ్యులు,కేంద్ర మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు, సినీ, పత్రికా, మీడియా,వ్యాపార, వాణిజ్య, రచయితలు సహా పలు రంగాలకు చెందిన ప్రముఖులు సుమారు 7వేల మందికి పైగా ఈసంస్మరణ సభకు హాజరు కానున్న



నేపథ్యంలో ఈకార్యక్రమాన్నివిజయ వంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది.

ఈ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సంపత్ కుమార్ ఈసంస్మరణ సభకు సంబంధించి చేస్తున్నపలు ఏర్పాట్లను మంత్రులకు వివరించారు. ముఖ్యంగా ప్రధాన వేదిక,దాని ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను,హాజరు కానున్న ప్రముఖులకు సంబంధించి చేస్తున్న వసతి, రవాణా ఇతర ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు.దివంగత రామోజీరావు జీవిత చరిత్రకు సంబంధించిన పోటో ఎగ్జిబిషన్ తోపాటు, ఆడియో వీడియో ప్రదర్శన వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత,జాయింట్ డైరెక్టర్లు టి.కస్తూరి భాయి,ఎస్.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఏఎస్‌ఎమ్‌ల సేవలు

- గిరిజన మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

అమరావతి, జూన్ 25,మహానాడు:
రాష్ట్ర వ్యాప్తంగా నున్న 554 గిరిజన పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఏఎన్ఎమ్‌ల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు.

గిరిజన పాఠశాలల్లో అనారోగ్యం, పోషక ఆహార లోపం సమస్యలు తలెత్తకుండా, తద్వారా విద్యార్థుల మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించిన తదుపరి పబ్లిసిటీ సెల్లో పాత్రికేయులతో మాట్లాడుతూ గిరిజనుల సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది ఐ.టి.డి.ఏ.ల పరిధిలోని 554 గిరిజన పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై ఏఎన్ఎమ్ లను డిప్యూట్ చేయడమే కాకుండా ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉండే ఈ విధానాన్ని గత ప్రభుత్వం నిలుపుదల చేసిన కారణంగా అనారోగ్యంతో, పోషకాహార లోపంతో పలువురు విద్యార్థులు మరణించడం జరిగిందన్నారు.

గిరిజన పాఠశాలల్లో అటు వంటి మరణాలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. గిరిజన పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించే లక్ష్యంతో విద్యార్థుల స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా ఉండేందుకై త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్సీ ద్వారా 2,024 ఉపాధ్యాయులను గిరిజన పాఠశాలల్లో భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

ప్రత్యేకించి గిరిజన విద్యార్థినులు విద్యనభ్యసించే గిరిజన బాలికల పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందని, అంటెండర్లుగా



కూడా మహిళలనే నియమించడం జరుగుతుందన్నారు. విద్యా భోధన, ఆహారం, భద్రత తదితర అంశాలపై ఫిర్యాదు చేసుకునేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేస్తామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడమే కాకుండా ఇతర అధికారులతో ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలను పునరుద్దరిస్తామని, ప్రసవం అనంతరం తల్లీ, బిడ్డలను క్షేమంగా వారి ఇళ్లకు చేరుస్తామన్నారు. వాహనాల ద్వారా రేషన్ ను ఇంటి వద్దే పంపిణీ చేసే విధానం వల్ల గిరిజనులు ఎన్నో సమస్యలు ఎదుర్కోవడం జరుగుచున్నదని, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో 962 రేషన్ డిపోలు ఉన్నాయని, ఆ డిపోల ద్వారానే రేషన్ పంపిణీ చేసే విధానాన్నిఅనుమతించే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు.

జిసిసి పరిధిలో 16 పెట్రోల్ బంకులు, 12 గ్యాస్ డిపోలు మరియు 12 సూపర్ మార్కెట్లు ఉన్నాయని వాటిని అభివృద్ధి పరుస్తామన్నారు. అరుకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని, దేశ, విదేశాల్లో అరుకు కాఫీ విక్రయాలను విస్తరింపచేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విస్తృత వినియోగం పర్యవసాన ఫలితాలను గిరిజన మహిళలు, బాలికలే అనుభవిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా రానున్న వందరోజుల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ విషయంలో ఇప్పటికే ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఆమె గుర్తుచేశారు. ప్రక్క రాష్ట్రాల నుండి ప్రత్యేకించి ఒడిస్సా నుండి ఎటువంటి మాధక ద్రవ్యాలు రాష్ట్రంలోకి రాకుండా చెక్ పోస్టుల్లో పటిష్టమైన తనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మాధక ద్రవ్యాల నిర్మూలన విషయంలో జిసిసి, పోలీస్, విజిలెన్సు వ్యవస్థలను కూడా అప్రమత్తం చేయనున్నట్లు ఆమె తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో ఎం.పి.డి.ఓ.ల ద్వారా కాకుండా ఐటిడిఏల ద్వారానే త్రాగునీటి పథకాల విస్తరణకు తగు చర్యలు చేపడతామన్నారు. పిటీజీలు నివశించే ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా గృహాల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024

## బీసీ, ఆశ్రమ పాఠశాలల భవన నిర్మాణాలను

# త్వరితగతిన పూర్తిచేయాలి

- **బీసీ,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ,హ్యాండ్లూమ్స్ & టెక్స్ టైల్స్ మంత్రి ఎస్.సవిత**



**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో అసంపూర్తిగా నున్న బీసీ భవనాలు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, హ్యాండ్లూమ్స్ & టెక్స్ టైల్స్ మంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేశించారు.

వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన మరామ్మత్తులపై నివేదికను అందజేయాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బీసీ,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖ అధికారులతో ఆమె సమావేశమై శాఖాపరంగా నిర్వహిస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు, శ్రీకాకుళం మరియు కర్నూలు జిల్లాల్లో బి.సి. భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

గుండుమల, గుడిబండ, గోనెబావి, రొద్దం, డోన్, బేతంచర్ల మరియు తొండూరు ప్రాంతాల్లో నిర్మాణంలోనున్న బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలను త్వరితగతిని పూర్తి చేసి విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. బీసీ, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖ ద్వారా అమలు చేయబడుచున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు పర్చేందుకు టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాధులను స్వీకరించాలన్నారు.

మెగా డిఎస్సీలో పోటీ పడే అభ్యర్థులకు సమర్థవంతమైన శిక్షణా కార్యక్రమాన్ని బి.సి.స్టడీ సర్కిళ్ల ద్వారా అందజేయాలని ఆదేశించారు.

బి.సి. స్టడీ సర్కిళ్లలో శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు క్యాలెండర్‌ను రూపొందించాలని ఆదేశించారు. బి.సి. కుల వృత్తుల వారి పంపిణీకి ఉద్దేశింపబడిన పనిముట్లు, పరికరాలు ఇంకా గోధాముల్లో ఉన్నట్లైతే వాటిపై సమగ్ర నివే దికను అందజేయాలని ఆదేశించారు. శాఖా పరంగా చేపట్టాల్సిన ప్రాధాన్యతా అంశాల అమలుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు పర్చాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంతరామ్, డైరెక్టర్ కృష్ణ మోహన్, బి.సి.ఫైనాన్సు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీకి మాత్రమే పింఛన్లపై పేటెంట్ ఉంది

- **రాష్ట్రంలో సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చింది**
- **చరిత్రలో నిలిచిపోయే విధంగా పింఛన్‌లను ఎన్టీఆర్ పరిచయం చేశారు**
- **ఇచ్చిన హామీల అమలుకు చంద్రబాబు అడుగులు వేయడంతో హర్షం వ్యక్తం అవుతోంది**
- **జగన్ రెడ్డి పింఛన్ ను 3 వేలు చేస్తానని సంవత్సరానికి రూ. 250 పెంచుతూ పింఛన్ దారులను మోసం చేశాడు**
- **అధికారంలో లేని మూడు నెలలతో కలిపి జూలై 1న రూ. 7000ల పింఛన్ అందించడానికి కేబినెట్ ఆమోదించడం హర్షణీయం**
- **పెంచిన నాలుగువేల పింఛన్‌లో రూ 2,845ను చంద్రబాబే పెంచారు. మీగిలిన వారు పెంచింది కేవలం 1100 చిల్లరే**
- **అన్ని హామీలు అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ఏ హామీని అమలు చేశాడో చెప్పడానికి చర్చకు సిద్ధమా?**
- **పదవి పోయి పదిరోజులు కూడా కాకుండానే అదిఎప్పుడు చేస్తావ్ ఇది ఎప్పుడు చేస్తావ్ అంటూ పేర్ని నానిలాంటి నేతలు నోరు పారేసుకుంటున్నారు**
- **అన్నప్రాసన రోజే అవకాయ పెట్టమనేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు**
- **మాజీ మంత్రి కె.ఎస్.జవహర్**



**మంగళగిరి,మహానాడు:**

అన్నప్రాసన రోజే అవకాయ పెట్టమనేలా వైసీపీ నేతల తీరు ఉందని.. పదవి పోయి పదిరోజులు కూడా కాకుండానే అదిఎప్పుడు చేస్తావ్ ఇది ఎప్పుడు చేస్తావ్ అంటూ పేర్ని నాని, కొడాలి లాంటి నేతలు నోరు పారేసుకోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి కేఎస్ జవహర్ మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

కె.ఎస్ జవహర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. చంద్రబాబు ఇచ్చిన ఐదు గ్యారెంటీలు మొదటి సంతకంతోనే అమలుపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీకి మాత్రమే పింఛన్లపై పేటెంట్ ఉంది. చరిత్రలో నిలిచిపోయే విధంగా పింఛన్ లను ఎన్టీఆర్ పరిచయం చేశారు.

30 రూపాయలు ఉన్న పింఛన్ అప్పటి కాంగ్రెస్ కేవలం రూ. 75 మాత్రమే పెంచారు. నాడు చంద్రబాబు రూ. 75 ఉన్న పింఛన్ ను 200 కు పెంచారు. వైసీపీ అధికారంలోకి రావడానికి రూ. 2000 ఉన్న పింఛన్ ను 3 వేలకు పెంచుతానన్న జగన్ రెడ్డి సంవత్సరానికి రూ.250 పెంచుతూ పింఛన్ దారులను దారుణంగా మోసం చేశాడు.

సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అధికారంలో లేని మూడు నెలలతో కలిపి జూలై 1న రూ. 7000 లను పింఛన్ దారులకు అందించడానికి కేబినెట్ ఆమోదించడం హర్షణీయం. పించన్ మీద ఆదారపడిన వ్యక్తులు, మహిళలు చంద్రబాబు చేసిన పనిపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల స్టంట్ కోసం పింఛన్లు ఆపి వృద్ధుల మరణానికి కారణమైన పాపం జగన్ రెడ్డిని వెంటాడింది.

అన్ని హామీలు అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ఏ హామీని అమలు చేశాడో చెప్పడానికి చర్చకు సిద్ధమా ? నేను చర్చకు సిద్ధం. పెంచిన నాలుగువేల పింఛన్ లో రూ 2,845 ను చంద్రబాబే పెంచారు. మీగిలిన వారు పెంచింది కేవలం రూ. 1100 చిల్లరే.

సామాజిక బాధ్యతతో ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి వృద్ధులకు పింఛన్ పెంచి ఆదుకున్న మహనీయుడు చంద్రబాబు. రాష్ట్రాభివృద్ధికోసం తపిస్తున్న నాయకుడు చంద్రబాబు. అలాంటి వ్యక్తికి ప్రజల సహకారం, దీవెనలు అవసరం. పదవి పోయి పదిరోజులు కూడా కాకుండానే అదిఎప్పుడు చేస్తావ్ ఇది ఎప్పుడు చేస్తావ్ అంటూ పేర్ని నానిలాంటి నేతలు పేలుతున్నారు.

వైసీపీ నేతలకు మెదడు పాడై ఏమి మాట్లాడుతున్నారో తెలియడంలేదు. కుటుంబాలుకు వృద్ధులు బరువుకాదు బాధ్యత అనేది తెలియజేసేందుకే పింఛన్ ను అందజేస్తున్నారు. 2014 జూన్ నాటికి 39 లక్షలు ఉన్న పింఛన్ లను చంద్రబాబు 54,25000లకు పెంచారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎక్కడా పింఛన్ లు పెంచిన దాఖలాలు లేవు.

డప్పుకళాకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు గౌరవ ప్రదంగా బ్రతికేలా పింఛన్ ఇచ్చి ఉదారతను చాటుకున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు. 1వ తారికే సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పింఛన్లు పంపిస్తాం. ప్రతి నెల నాలుగువెల పింఛన్ ఇంటికి వస్తుంది. ఇచ్చి హామీలు అమలు చేయడం చంద్రబాబుకే సాధ్యం. చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం మొదలవుతోంది.

ఒకవైపు ఆదాయం పెంచుతూనే సంక్షేమానికి పెద్దపీట వేయబోతున్నాం. పేదలపట్ల, వృద్ధుల పట్ల, వితంతువుల పట్ల చంద్రబాబుకు ఏవిధమైన వైఖరి ఉందో పెంచిన పింఛనే తెలియజేస్తుంది. అన్నప్రాసన రోజు అవకాయ పెట్టమనేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. పేర్నినాని, కొడాలి నాని, జగన్ రెడ్డిలు మాత్రమే సైకోలు కాదు అనుచరులు కూడా అలాగే ఉన్నారు బెంగుళూరు ఉదంతమే ఉదాహరణ.

ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తాం. సంక్షేమ రాజ్యాన్ని తీసుకొస్తాం. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రాలేదని వాళ్ల కార్యకర్తలే చెబుతున్నారు. తన అనుంగులకు బిల్లులు క్లియర్ చేసి చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఆపారు. అందుకే రాళ్లతో దాడి చేశారు. జగన్ రెడ్డి వారినుండి తప్పించుకోవడానికి బెంగళూరు పారిపోయాడు. జగన్ రెడ్డికి మొదటి నుండి భయమే... నేడు సెంట్రల్ జైల్ కు కూడా లేని సెక్యూరిటీ తన ఇంటికి పెట్టుకున్నాడు.. హెలిప్యాడ్ కూడా ఇంట్లోనే ఉంది.

కోడికత్తి డ్రామాలు, జగన్ రెడ్డి వలన ఇబ్బంది పడిన వ్యక్తులతో ఏర్పడిన భయం వలన తనకు అభద్రత ఉంటే ఉండొచ్చు అందుకే 980 మందికి సెక్యూరిటీని పెట్టుకున్నారు. ఒక ప్రధానికి కూడా ఇంత సెక్యూరిటీ ఉంటుందో లేదో తెలియదు. చేసిన నేరాలు వెంటాడతాయన్న భయంలో జగన్ రెడ్డి ఉన్నాడు.

# ఎమర్జెన్సీలో.. వివిధ వేషధారణల్లో మోదీ





ప్రధాని నరేంద్ర మోదీకి సంబంధించిన కొన్ని అరుదైన చిత్రాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఎమర్జెన్సీ సమయంలో పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు ఆయన వివిధ వేషధారణల్లో ప్రజాక్షేత్రంలో తిరిగేవారట. చాలా కాలం కాషాయ వేషధారణలో స్వామీజీగా, తలపాగా ధరించిన సిక్కు వ్యక్తిగా ఆయన అవతారమెత్తారట. ఈ గెటప్ లో ఆయన సన్నిహితులు సైతం గుర్తించలేకపోయారని 'మోదీ ఆర్కైవ్' ట్వీట్ చేయగా.. దీనిని మోదీ షేర్ చేశారు.

# త్వరలోనే టెట్

- **విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి,మహానాడు:**

నిరుద్యోగ టీచర్లు గత మూడునెలలుగా ఎదురుచూస్తున్న ఎపి టెట్ ఫలితాలను ఈరోజు విడుదల చేశాను. టెట్ లో అర్హత సాధిస్తేనే డిఎస్సీ రాసేందుకు అర్హులు కావడం, డిఎస్సీలో టెట్ మార్కులకు 20శాతం వెయిటేజి ఉండటంతో ఈ ఫలితాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2.35 లక్షలమంది నిరుద్యోగ టీచర్లు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. టెట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు నా శుభాకాంక్షలు. మన ప్రజాప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ కి అందరూ సన్నద్ధం కావాలని కోరుకుంటున్నాను. ఈ టెట్ లో క్వాలిఫై కాని అభ్యర్థులకు, కొత్తగా బిఈడి, డిఈడి పూర్తిచేసుకున్న వారికి



అవకాశం కల్పిస్తూ త్వరలోనే టెట్ నిర్వహించబోతున్నాం. ఆ తరువాత మెగా డిఎస్సీ ఉండబోతుంది. ఈ లింక్ ద్వారా టెట్ రిజల్ట్స్ తెలుసుకోండి.

## గవర్నమెంట్ డబ్బులతో కాకుండా

# సొంత డబ్బులతో చేస్తారా?

- **సూపర్ సిక్స్ సహా ఇచ్చిన హామీలనుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఫేక్ న్యూస్**
- **జగన్‌కి మొత్తం 196 మంది సెక్యూరిటీ ఉంటే 986 మంది అని ఎలా రాస్తారు?**
- **చంద్రబాబు సీఎంగా ఉండగా, ఆయనతోపాటు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మిణి, దేవాన్ష్‌లకు సెక్యూరిటీ ఇవ్వలేదా?**
- **దేవాన్ష్‌కు నలుగురితో సెక్యూరిటీ ఇవ్వలేదా?**
- **భద్రత గురించి కాబట్టే.. అప్పుడు ఎవ్వరూ ప్రశ్నించలేదు.**
- **మరి ఇప్పుడు జగన్ భద్రతపై ఇంత విషప్రచారం ఎందుకు చేస్తున్నారు?**
- **పార్టీ ఆఫీసులకు స్థలాలు ఇవ్వాలని జీవో ఇచ్చింది చంద్రబాబే**
- **జగన్ తాడేపల్లిలోనే ఉండి రాజకీయాలు చేస్తారు**
- **మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)**



**తాడేపల్లి,మహానాడు:**

సీఎం ప్రాణాలు కాపాడటానికి గవర్నమెంట్ డబ్బులతో కాకుండా సొంత డబ్బులతో చేస్తారా? మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సెక్యూరిటీపై ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలో అసత్య కథనాలు ప్రచారం చేస్తున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. సూపర్ సిక్స్ సహా ఇచ్చిన హామీలనుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఫేక్‌న్యూస్‌ను సృష్టిస్తు న్నారు.

జగన్‌కి మొత్తం 196 మంది సెక్యూరిటీ ఉంటే 986 మంది అని ఎలా రాస్తారని నిలదీశారు. చంద్రబాబు సీఎంగా ఉండగా, ఆయనతోపాటు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మిణి, దేవాన్ష్‌లకు సెక్యూరిటీ ఇవ్వలేదా? దేవాన్ష్‌కు నలుగురితో సెక్యూరిటీ ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. భద్రత గురించి కాబట్టే.. అప్పుడు ఎవ్వరూ ప్రశ్నించలేదని నాని చెప్పారు. మరి ఇప్పుడు జగన్ భద్రతపై ఇంత విషప్రచారం ఎందుకు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తాడేపల్లి నివాసం మీదా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

పార్టీ ఆఫీసులకు స్థలాలు ఇవ్వాలని జీవో ఇచ్చింది చంద్రబాబేనని గుర్తుచేశారు. 33 ఏళ్ల లీజు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా, 99 ఏళ్లు లీజుకు పెంచుకున్నారన్నారు. టీడీపీ కట్టుకున్న ఆఫీసులు పూరిపాకలు, గుడిసెలు కాదుకదా? అని ఎద్దేవా చేశారు. మీలా ప్రభుత్వ కాంట్రాక్టులు ఇచ్చుకున్న వారితో మేం ఆఫీసులు కట్టించుకోలేదని, పార్టీ డబ్బుతో కట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ, మాజీగా ఉన్న సమయంలోనూ ఎంత మంది సెక్యూరిటీ ఉన్నారు? వారి జీతాలు ఎంత? బయటపెట్టాలని సవాల్ విసిరారు. సుమారు 1800 నుంచి 2000 మంది సెక్యూరిటీని నియమించుకోలేదా? అని ప్రశ్నించారు.

### జగన్ సెక్యూరిటీ మొత్తం 196 మంది మాత్రమే

వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి కి.. సివిల్ పోలీసులకు సంబంధించి సీఐలు, ఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు 18 మంది ఉంటారని పేర్ని నాని వెల్లడించారు. ఆర్మ్ డ్ ఫోర్స్ 33 మంది, ఏపీ స్పెషల్ పోలీస్ బెటాలియన్ నుంచి 89 మంది, జగన్ మోహన్ రెడ్డి సీఎం హోదాలో ఎప్పుడు బయటకు వచ్చినా బ్లాక్ డ్రెస్‌లో ఉండే ఆక్టోపస్ కు సంబంధించిన 13 మంది, సీఎం ఇంటి సరిహద్దుల్లో 23 మంది, సీఎం కాన్వాయ్ 21 మంది, మొత్తం 196 మంది సీఎంతో ఉండే సిబ్బంది అని, ఆయనకు కేటాయించిన మేరకు ఉన్నారని స్పష్టం చేశారు. వీళ్లు తప్ప ఇంకెక్కడైనా, ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు.

సీఎంగా ఉండగా జగన్‌కి బెంగళూరులో సెక్యూరిటీ లేదని, ప్రభుత్వంలో ఉన్నవారు వాకబు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో జగన్ మోహన్ రెడ్డి ఇంటి వద్ద లోటస్ పాండ్‌లో ఆక్రమణలు కొట్టేశారని కొన్ని వార్తలు రాశారని, సీఎంకి, ఆక్రమణలకు ఏం పని? అని ప్రశ్నించారు. సీఎం సెక్యూరిటీ వింగ్ సీఎం గారి ఇంటి బయట పోలీసులు ఆఫ్ డ్యూటీలో ఉన్న వారు పడుకోవడానికి తాత్కాలికంగా ఫుట్ పాత్ మీద రేకుల షెడ్లు నిర్మించారన్నారు.

ఈ తాత్కాలిక నిర్మాణాలు చంద్రబాబు నాయుడు హైదరాబాద్ ఇంటి దగ్గర పాత రోజుల్లో 1996 నుంచి ఉన్నాయి. ఎన్టీ రామారావు, విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య ఇళ్ల వద్ద కూడా కట్టారు. అలాగే జగన్ మోహన్ రెడ్డి ఇంటి దగ్గర కూడా తాత్కాలికంగా సీఎం సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ వింగ్ వాళ్లు తాత్కాలికంగా బ్యారెక్స్ కట్టారు. పోలీసులు ప్రతి 3 గంటలకోసారి మారుతారు కాబట్టి పడుకోవడానికి కట్టారని గుర్తు చేశారు. ఎవరో రెడ్డికి నచ్చలేదు. కమిషనర్ గారికి చెప్పారు, పడేశారని చెప్పారు. దానితో జగన్ కి ఏం సంబంధం? అని నిలదీశారు.

చంద్రబాబు నాయుడు 2014 నుంచి 2019 దాకా సెక్యూరిటీకి జీతాలు ఎంత అయ్యాయి? మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం దగ్గర, చంద్రబాబు నాయుడు ఇంటి ఎదురుగా ఖాళీ స్థలంలో, ఇంటి వెనుకవైపు, భవానీ ఐల్యాండ్, ఇంటి పక్కన, మదీనాగూడ ఫాం హౌస్, జూబ్లీహిల్స్ మీ రాజ మహల్, చంద్రబాబు చుట్టూ ఎంత మంది పోలీసులు ఉంటున్నారు? ఏపీ పోలీసులు కాకుండా నేషనల్ సెక్యూరిటీ సిబ్బంది ఎంత మంది ఉన్నారు? అన్ని చోట్లా ఎంత మంది ఉన్నారో లెక్క చెప్పండని సవాల్ విసిరారు.

2014 నుంచి 2019 దాకా ఎక్కడెక్కడ ఎంత మంది పోలీ సులను వాడారు? సుమారుగా 1800 నుంచి 2000 మంది పోలీసులను వాడారు కదా? అని ప్రశ్నించారు. ఉండటం తప్పు అనిగానీ తాను అనటం లేదన్నారు. చంద్రబాబు నాయుడు వి, లోకేష్ వి, లోకేష్ భార్యవి, అబ్బాయివి, చంద్రబాబు నాయుడు శ్రీమతి గారివే ప్రాణాలు.. జగన్ మోహన్ రెడ్డి వి ప్రాణాలు కాదా? అని నిలదీశారు.

ఉండవల్లిలో లోటస్ హోటల్ నుంచి మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం మీదుగా కరకట్ట రోడ్డు మొత్తం ట్రాఫిక్ జడ్జిలను తప్ప ఎవరినైనా వెళ్లనిచ్చేవారా? ఆఖరికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు కూడా అటు దారి లేదు కదా? అని ప్రశ్నించారు. మందడం, వైకుంఠపురం, కృష్ణాయపాలెం ఊర్లకు లోపలి నుంచి చుట్టూ తిరిగి రావాల్సిందే కదా అని గుర్తు చేశారు. మొత్తం 13 కిలోమీటర్లు రోడ్డు మూశారా? లేదా? అని ప్రశ్నించారు. సీఎం నివాసం ఉంటున్నప్పుడు సెక్యూరిటీ రివ్యూలో ఏ రోడ్డు బ్లాక్ చేయాలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

21.07.2016న జీవో నంబర్ 340ని చంద్రబాబు గారు తెచ్చారని, పార్టీ ఆఫీసులకు స్థలాలిచ్చిన ఆనవాయితీని తెచ్చామన్నారని గుర్తు చేశారు. అందులో కేటగిరీల వారీగా జాతీయ పార్టీలు, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, ఎవరికైతే 50 శాతం తగ్గకుండా శాసనసభలో సభ్యులున్నారో వాళ్ల కేంద్ర కార్యాలయం కట్టుకోవడానికి 4 ఎకరాలు కేటాయించవచ్చున్నారని తెలిపారు. ఆ సంఖ్య 25 శాతం పైన ఉంటే ఆ పొలిటికల్ పార్టీకి అర ఎకరం, 25 శాతం లోపు ఉండి ఒక్క సభ్యుడైనా ఉంటే 1000 గజాలు, అలాగే జిల్లా కేంద్రాల్లోనూ స్థలాలు ఇవ్వొచ్చని పేర్కొన్నట్లు తెలిపారు.

ఈ జీవోను ఆధారం చేసుకుని చంద్రబాబు ప్రభుత్వం 2016 నుంచి 2019లోపు 10 జిల్లాల్లో ఆఫీసులు కేటాయించుకున్నారని పేర్ని నాని గుర్తు చేశారు. వైయస్సార్ కడప, శ్రీకాకుళం, మంగళగిరి, విజయనగరం, చిలకలూరిపేట, గుంటూరు, విజయవాడ, ప్రకాశం, చిత్తూరు కాకినాడ, నెల్లూరు, ఏలూరు, గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో స్థలాలు తీసుకున్నారని, 33 ఏళ్లకు మించి ఇవ్వకూడదని జీవో వాళ్లే ఇచ్చి, 99 ఏళ్లకు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు.

తాడేపల్లిలో జగన్ మోహన్ రెడ్డి ఇంటి చుట్టుపక్కల అపార్ట్ మెంట్లు ఉన్నాయి కాబట్టి ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేశారని పేర్ని నాని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ఎన్నికల్లో గెలిచే వరకు తాడేపల్లిలోనే ఉండి రాజకీయాలు చేస్తారని స్పష్టం చేశారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండని సవాల్ విసిరారు. భారతదేశంలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతంలో 5వ పెద్ద పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. జగన్ తగ్గుతాడా? తప్పుడు కేసులు పెట్టి జైల్లో మగ్గదీస్తేనే భయపడనివాడు ఇప్పుడెలా భయపడతాడు? అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో 65 శాతం మంది చూసే టీవీ9, ఎన్టీవీ, సాక్షి టీవీలను కేబుల్ చానళ్లలో నిషేధించారని మండిపడ్డారు. మొత్తం 15 మంది ఎంఎస్‌ఓలపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశామన్నారు. ఏ నంబర్లలో అంతకు ముందు వచ్చాయో అదే స్థానంలో ప్రసారం చేయాలని జడ్జిమెంట్ వచ్చిందన్నారు. ప్రసారం చేయకపోతే న్యాయపోరాటం చేస్తామన్నారు.

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024



# ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపచేద్దాం

- మహిళల రక్షణ విషయంలో ఎక్కడా రాజీపడవద్దు
- సభ నియమావళిపై అవగాహన పెంచుకోవాలి... సభా సంప్రదాయాలు గౌరవించాలి
- శాఖాపరమైన అంశాలను, ప్రజా సమస్యలను అధ్యయనం చేసి చర్చల్లో పాల్గొనాలి
- గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఉక్కు పాదం మోపుతున్నాము
- పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు త్వరలో అభినందన కార్యక్రమం
- నియోజకవర్గాల పర్యటనకు ప్రణాళిక రూపొందిస్తున్నాము
- జనసేన శాసన సభ్యులకు సభ నియమావళిపై అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ, మహానాడు:**

'మనపై ప్రజలు ఎన్నో ఆశలతో... ఆకాంక్షలతో ఉన్నారు. భారీ మెజారిటీలతో, 100 శాతం స్ట్రయిక్ రేట్ తో గెలిపించి శాసన సభకు పంపించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను సభలో ప్రతిఫలింపచేద్దాము' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

జనసేన పార్టీ శాసన సభ్యులకు మంగళవారం ఉదయం సభా వ్యవహారాలు, నియమావళి, సంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మన నుంచి గెలిచినవారిలో ఎక్కువ శాతం శాసనసభ వ్యవహారాలకు కొత్తవారే. అందరం సభ నియమావళి, సంప్రదాయాలపై అవగాహన తెచ్చుకోవాలి. నియమావళిని పాటిస్తూ, సంప్రదాయాలను గౌరవించాలి. సభలో హుందాగా ఉండాలి. మన నడవడిక, చర్చించే విధానం ప్రజల మన్ననలు పొందాలి. సభలో కొద్ది రోజుల కిందటే ప్రమాణం చేశాము.

ఇక్కడి నుంచి తొలి 100 రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపై కూడా దృష్టిపెట్టండి. ప్రభుత్వ శాఖలను, పాలనపరమైన విధివిధానాలను, నిబంధనలను, పథకాలను, వాటి అమలు తీరునీ, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరుతున్నాయా లేదా... లాంటి విషయాలను అధ్యయనం చేయాలి. ఆ తరవాత మీరు చేసే చర్చలు ఎంతో బలంగా ఉంటాయి.

### శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలి. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమంగా సాగాలి. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పన ఎంతో అవసరం ఉంది. శాంతిభద్రతల పరిరక్షణకు ఎక్కడా రాజీపడవద్దు. మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి. గంజాయి, మాదకద్రవ్యాల మాఫియా ఆందోళనకర పరిస్థితులు సృష్టించాయి. డ్రగ్స్ ముఠాలు, బ్లేడ్ బ్యాచ్ ల నుంచి యువతను కాపాడుకోవడం సమాజానికి ఎంతో అవసరం. ఆ ముఠాలపై ఉక్కుపాదం మోపుతున్నాము.

### మర్యాదపూర్వకమైన భాష వాడాలి

విషయాన్ని చెప్పేటప్పుడు భావ తీవ్రత ఉండవచ్చు. భాష సరళంగా, మర్యాదపూర్వకంగా ఉండాలి. అధికారులు, ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు, చర్చల్లో పరుష పదజాలం వాడవద్దు. ప్రజలతో గౌరవంగా ఉంటూ వారు తమ బాధలు, సమస్యలు చెబితే జాగ్రత్తగా వినాలి.

### నియోజకవర్గాల్లో జనవాణి చేపట్టండి

మన పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాము. ఈ కార్యక్రమం అయిన తరవాత మీరు నియోజకవర్గ స్థాయిలో అభినందన కార్యక్రమాలు చేపట్టండి. మీ గెలుపు కోసం తోడ్పడిన కూటమి నాయకులను, మన పార్టీ నాయకులను అభినందించండి.

పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా పని చేసిన జన సైనికులు, వీర మహిళలను, సభలు, కార్యక్రమాల్లో వాలంటీర్లుగా పని చేసిన వారిని గుర్తించండి. వారి కోసం ప్రత్యేకంగా కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహించాలి.



వారితో గౌరవభావంతో ఉండాలి. మన పార్టీ శ్రేణులను బలోపేతం చేసే బాధ్యత మీపై ఉంది. ఇటువంటి అవగాహన చర్చలు ప్రతి నెల నిర్వహించుకుందాము. అలాగే నియోజకవర్గాల్లో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. జనసేన పక్షాన చేసిన జనవాణి కార్యక్రమం ఎంతో విజయవంతం అయింది. మీరు కూడా నియోజకవర్గ స్థాయిలో ప్రతి నెలా జనవాణి చేపట్టండి" అన్నారు.

### బడ్జెట్ సమావేశాల చర్చల్లో ప్రభావశీలంగా పాల్గొనాలి: నాదెండ్ల మనోహర్



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "బడ్జెట్ సమావేశాలు త్వరలో మొదలు కాబోతున్నాయి. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈ సమావేశాల ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోగలుగుతారు. మనం సభలో లేవనెత్తే అంశాలు, చర్చల్లో పాల్గొనేందుకు తగిన అధ్యయనం చేయాలి. మన నియోజకవర్గ అంశాలను ప్రస్తావించడంతోపాటు వాటిని రాష్ట్ర స్థాయి కోణంలో కూడా సభలో చర్చించడం కూడా ముఖ్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శాసన సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే 'రైతు భరోసా'

- పథకాల్లో ప్రజాధనం వృధాకానీయం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మహానాడు**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 110 గ్రామీణ నియోజకవర్గాల్లో వున్న రైతువేదికలలో, నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్సు ద్వారా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు, ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వం ప్రవేశపెట్టే 'రైతు భరోసా' గురించి రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

ముందుగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, తమ ప్రభుత్వం రైతుబంధు స్థానంలో రైతుభరోసా పథకాన్ని తీసుకొస్తుందని, పెట్టుబడి సహాయం కూడా 10000 నుండి ఎకరానికి 15000 రూపాయల పెంచుతున్నామని, ఐతే రైతుబంధు తరహాలో ప్రజాధనము వృధా కాకుండా ఉండేందుకు పటిష్ట విధానాలను రూపొందించుటకు తమ ప్రభుత్వము కసరత్తు చేస్తుందని తెలియచేశారు. గతంలో సాగులో లేని భూములకు కూడా రైతుబంధు వర్తింపచేసి 12 విడతలలో దాదాపు 25,670 కోట్ల రూపాయల ప్రజాధనం వృధా చేశారని, 93శాతం వాటా ఉన్న సన్న, చిన్నకారు రైతుల వాటా రైతుబంధు మొత్తంలో 68 శాతం కూడా లేదని, అంతేకాకుండా



17.5శాతం ఉన్న కౌలు రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసారని పేర్కొన్నారు. మంత్రి మాట్లాడిన పిదప దాదాపు అన్ని జిల్లాల నుండి రైతులు, మంత్రి ఇలా ప్రత్యక్షంగా రైతుల అభిప్రాయాలు తీసు కోవడం శుభపరిణామం అని, రైతులకు వర్తింపచేసే పథకాలలో విధివిధానాలలో వారిని కూడా భాగస్వామ్యం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారివారి సూచనలు అందించారు. చాలా మంది రైతులు పథకాన్ని సాగుచేసే వారికి, అదేవిధంగా సాగులో ఉన్న భూమికే పెట్టుబడి సహాయం అందించాలని, అంతేకాకుండా గరిష్ట పరిమితి విధించి రైతుభరోసా పథకాన్ని వర్తింపచేయాలని కోరారు.

రైతునేస్తం కార్యక్రమంలో వెల్లడించిన మరియు రాత పూర్వకంగా సేకరించిన సూచనలను అన్నిటిని క్రోడీకరించి, ఒక నివేదిక తయారుచేయవల్సిందిగా డైరెక్టర్ గోపిని ఆదేశించారు.


తమ ప్రభుత్వం రైతుభరోసాకు సంబంధించి ఎటువంటి విధానపరమైన నిర్ణయాలు ఇంకా తీసుకోలేదని, పూర్తిగా అందరి అభిప్రాయాలు, శాసనసభలో సభ్యులతో చర్చించిన పిదప పథకాన్ని తీసుకొస్తామని, ఆలస్యమైన కూడా అర్హులకు మాత్రమే అందేవిధంగా రూపకల్పన చేస్తామని తెలియచేశారు.

రైతునేస్తం కార్యక్రమంలో ప్రణాళికసంఘ ఉప చైర్మన్ చిన్నారెడ్డి, అఖిలభారత కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి , రైతుసంఘ నాయకులు అన్వేష్ రెడ్డి వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ మరియు ఉద్యానశాఖ డైరెక్టర్లు, జిల్లాల నుండి కలెక్టర్లు, జిల్లా వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నగర వాస్తు ప్రమాణాల మేరకు వాటిని తెరిచి ఉంచాం

- అయోధ్య ఆలయంలో నీరు నిలిచిపోయిందంటూ వచ్చిన వార్తపై నృపేంద్ర మిశ్రా క్లారిటీ

**అయోధ్య,మహానాడు:**







అయోధ్యలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా రామమందిరంలో నీరు నిలిచిపోయిందంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రాణప్రతిష్ట వేడుక నాటికి మొదటి అంతస్తు మాత్రమే పూర్తయి సిద్ధంగా ఉండగా, రెండవ, మూడవ అంతస్తులు నిర్మాణంలో ఉన్నాయని మనందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా వాస్తవాలు తెలియజేస్తూ కింద తెలిపిన ప్రకారం ఒక ప్రకటన విడుదల చేశారు.

"నేను అయోధ్యలోనే ఉన్నాను. మొదటి అంతస్తు నుంచి వాన నీరు వస్తుండటం కనిపించింది. ఇది ముందే ఊహించినదే, ఎందుకంటే ప్రస్తుతం గురు మంటప్‌కి పై కప్పు వంటిది ఏమీ లేకుండా పూర్తిగా తెరవబడి బహిరంగమై ఉంది. రెండవ అంతస్తు, శిఖర నిర్మాణాలు పూర్తయితే ఇది మూసివేయబడు తుంది. మొదటి అంతస్తులో పనులు జరుగుతున్నందున కాలువమార్గంలో నీరు నిలిచి ఉండటాన్ని నేను గమనించాను.

ఈ పనులు పూర్తవగానే కాలువమార్గాన్ని మూసివేస్తారు. ఇక గర్భాలయంలో డ్రెయినేజి లేదు. ఎందుకంటే, మంటపాలన్ని టిలోనూ నీరు నిల్వ కాకుండా తగినంత వాలును కలిగి ఉన్నాయి. గర్భాలయంలోని నీరు కనిపిస్తే మానవశ్రమతో తొలగిస్తారు. అదీగాక, భక్తులెవరూ విగ్రహానికి అభిషేకాలు చెయ్యరు.

ఇక్కడ డిజైన్ లేదా నిర్మాణానికి సంబంధించిన సమస్యేమీ లేదు. బాహాటంగా తెరిచి ఉన్న ఆ మండపాలలోకి వాననీరు వచ్చే అవకాశముండగా, దీనిపై గతంలోనే చర్చ జరిగింది. అయితే, నగర వాస్తు ప్రమాణాల మేరకు వాటిని తెరిచి ఉంచాలనే నిర్ణయం జరిగింది."

# చట్టం చూస్తూ ఊరుకుంటుందా జగన్ రెడ్డి?

- చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది
- 26 జిల్లాలలో వైసీపీ కార్యాలయ నిర్మాణం కోసం 2 ఎకరాల చొప్పున అక్రమంగా స్థలాలు కేటాయించారు
- రూ.900 కోట్ల విలువైన స్థలాలకు ఒక్కదానికి కూడా సరైన అనుమతి తీసుకోలేదు
- అధికారంలో ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు కట్టుకుంటారా? రాష్ట్రం మీ సొంత జాగీరా?
- మా కార్యాలయాలు పడగొడతున్నారంటూ ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారు
- ప్రజా వేదిక ఏపార్టీది కాకపోయి, ఏవ్యక్తికి చెందింది కాకపోయినా చంద్రబాబు అక్కడ ప్రజా సమస్యలు పరిష్కరించారని, ప్రజా సమస్యలపై నిర్ణయాలు తీసుకున్నారన్న అక్కసు, ఈర్షతో కూలగొట్టారు
- ఈ విధ్వంసానికి కారకులు మీరు, పది మందికి ఉపయోగపడే ప్రజా వేదికను కూలగొట్టింది మీరే
- వైసీపీ పార్టీ కార్యాలయాల నిర్మాణంకు రాంకీ సంస్థకు ఏంటి సంబంధం ?
- జగన్ రెడ్డి లండన్ భవనంలోకి వెళితే.. ఈ భవనాలు అన్ని అయోధ్య రామిరెడ్డి పరం అవుతాయా?
- ప్రజా వేదికను కూల్చిన మీకు ఈ కూల్చివేతలను అడిగే హక్కు లేదు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

**మంగళగిరి,మహానాడు**

నాడు ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా వేదిక అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేసిన వైసీపీ నేతలు.. నేడు సక్రమం కాకుండా అక్రమంగా నిర్మించిన భవనాలను కూలుస్తుంటే ఎందుకు పెడబొబ్బలు, గగ్గోలు పెడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. టీడీపీ మంగళగిరి జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

వర్ల రామయ్య మాట్లాడుతూ.. అధికారం ఉందని అడ్డగోలుగా నిర్మాణాలు చేస్తే చట్టం చూస్తూ ఊరుకుంటుందా జగన్ రెడ్డి.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.



అధికారం ఉందని... అధికారం మీకే శాశ్వతమనే భ్రమలో 26 జిల్లాలలో వైసీపీ కార్యాలయ నిర్మాణం కోసం 2 ఎకరాల చొప్పున అక్రమంగా స్థలాలు కేటాయించారు. రూ. 900 కోట్ల విలువైన స్థలాలకు ఒక్కదానికి కూడా సరైన అనుమతి తీసుకోలేదు.

అధికారంలో ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు కట్టుకుంటారా? రాష్ట్రం మీ సొంత జాగీరా? మా కార్యాలయాలు పడగొడతున్నారంటూ ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు. మీ కార్యాలయాలు పడగొట్టడం లేదు అక్రమంగా ఏ పర్మిషన్ లు తీసుకోకుండా నిర్మించిన అక్రమ కట్టడాలను పడగొడుతున్నారు.

ప్రజా వేదిక ఏపార్టీది కాకపోయి, ఏవ్యక్తికి చెందింది కాకపోయినా చంద్రబాబు అక్కడ ప్రజా సమస్యలు పరిష్కరించారని, ప్రజా సమస్యలపై నిర్ణయాలు తీసుకున్నారన్న అక్కసు, ఈర్షతో కూలగొట్టారు. శ్రీకాకుళం, అనకాపల్లి, పార్వతీపురం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తాడేపల్లి, నరసరావుపేట, నెల్లూరు, నంద్యాల, పుట్టపర్తి, బాపట్ల, కడప, తిరుపతుల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు మొదలు పెట్టారు. ఏ జిల్లాలో కూడా పర్మిషన్ తీసుకోలేదు. అధికారం మీ చేతుల్లో ఉంటే అక్రమ నిర్మాణాలు చేపడతారా? అక్రమాలు సక్రమం అవుతాయా?

సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు లెక్కపెట్టకుండా అక్రమంగా పార్టీ కార్యాలయాలను పంటకాలువలు, ప్రభుత్వ భూముల్లో చేపడితే చట్టం ఊరుకుంటుందా? పార్టీ కార్యాలయాలు అన్ని రాంకీ అయోధ్య రామిరెడ్డి గారు నిర్మిస్తారట.. ఎలా? వైసీపీ ఎత్తిపోతే దొడ్డిదారిన రాంకీ అయోధ్యరామిరెడ్డికి వైసీపీ భవనాలను కట్టబెట్టేందుకు జగన్ రెడ్డి దురాలోచనగా ఉంది. పార్టీ కార్యాలయాల నిర్మాణంకు రాంకీ సంస్థకు సంబంధం ఏంటి?

రాంకీ సంస్థ వైసీపీకి పార్టీకి స్వచ్ఛందంగా భవనాలను నిర్మిస్తామని ప్రకటన చేస్తుందా? జగన్ రెడ్డి లండన్ భవనంలోకి వెళితే ఈ భవనాలు అన్ని అయోధ్య రామిరెడ్డి పరం అవుతాయా? అయోధ్యరామిరెడ్డి పేరిట స్థలాలు భవనాలు అన్ని ఎందుకు ఉన్నాయో జగన్ రెడ్డి సమాధానం చెప్పగలడా? వైసీపీకి అధికారం ఇచ్చింది దోచుకు తింటానికా? పైగా నంగనాచి ఏడుపులు మొసలి కన్నీరు కరుస్తున్నారు.

మళ్లీ టీడీపీ కార్యాలయం కట్టుకోవడానికి మేము ఒప్పుకున్నామని సిగ్గులేకుండా చెబుతున్నారు. ఎన్ని కేసులు పేట్టారు. అది కప్పి పెడితే పోతుందా? 22.06.2015న ఆత్మకూరు గ్రామంలో ర్వే నెం. 392లో 3.65 ఎకరాల భూమిని జీవో నెం.228 ద్వారా టీడీపీ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం అప్పగించడం జరిగింది. లీజ్ డీడీ, సేల్ డీడీ, మార్టిగేజ్ డీల్, సీఆర్ డీ అనుమతి తరువాతే మంగళగిరిలో జాతీయ పార్టీ కార్యాలయం నిర్మించడం జరిగింది.

అనుమతులు అన్ని తీసుకున్న తరువాతే చట్టబద్ధంగా టీడీపీ పార్టీ ప్రధాన కార్యాలయం నిర్మించారు. ఆయినా ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో కేసు వేయిస్తే ఆ చెంప ఈచెంప వాయించారు. టీడీపీ పార్టీ కార్యాలయం సక్రమ నిర్మాణమేనని. వైసీపీ చేపట్టినవి అన్ని అక్రమ కట్టడాలే.. ఇకనైన జగన్ రెడ్డి మొసలు కన్నీరు కార్చడం ఆపాలి.

అన్ని అనుమతులు ఉన్నాయి కాబట్టే జగన్ రెడ్డి చేయి టీడీపీ ఆఫీసుపై పడలేదు. లేదంటే ఈ దుర్మార్గుల చేతిలో టీడీపీ కార్యాలయం ధ్వంసం అయ్యేది. తాడేపల్లిలో మీరు కట్టుకున్న ప్రధాన కార్యాలయానికి కార్పొరేషన్, సీఆర్డీఏ పర్మిషన్ తీసుకున్నారా సేల్ డీడ్ సరిగా ఉందా, మార్టిగేజ్ డీడ్ రాయించారా? ఇక మీదనైనా అన్ని పర్మిషన్ లు తీసుకుని వైసీపీ భవనాలు నిర్మించుకోవాలి.. అక్రమంగా నిర్మిస్తే చట్టం, ప్రభుత్వం ఊరుకోదు. అధికారం శాశ్వతం కాదని చట్టాలు శాశ్వతమని గుర్తుపెట్టుకోవాలి.

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఇరిగేషన్ సైట్ విజయవాడలో టీడీపీ పార్టీ కార్యాలయానికి కావాలంటే ఇవ్వడానికి వీళ్లేదని ఇరిగేషన్ శాఖ చెప్పింది. వాళ్లకు ఉన్న అనుమాలు తీర్చి, డిమాండ్ చేసిన డబ్బులు కట్టి చట్టబద్ధంగా తీసుకోవడానికి సంవత్సరకాలం పట్టింది. మీకులాగ దోచేయండి కొట్టేయండి అని మా చంద్రబాబు చెప్పరు.

వైసీపీ నేతలు అక్రమంగా కట్టిన భవనాలు అన్ని కూల్చివేయడం సక్రమమే. అవి సక్రమం అయితే పడగొడుతుంటే కోర్టుకు వెళ్లకుండా ఉంటారా మీరు. అధికారంలో మీరే శాశ్వతంగా ఉంటారని ఇలాంటి తప్పుడు పనులకు పూనుకున్నారు. ప్రజా వేధికను కూల్చిన మీకు ఈ కూల్చివేతలను అడిగే హక్కు లేదు. కూల్చివేతలపై వైసీపీ నేతలు చేస్తున్న వాదనల్లో పసలేదు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 26, జూన్ 2024

పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వినుకొండ శాసన సభ్యులు జి.వి.ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు, మక్కెన మల్లిఖార్జున రావు మరియు గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు, మరియు స్థానిక నాయకులు





# నామినేటెట్ పోస్టులకు చంద్రబాబు పచ్చ జెండా

◆ అధినేతల ప్రసన్నం కోసం నేతల పరుగులు..

(వాసిరెడ్డి రవిచంద్ర)

రాజకీయ చైతన్యం ఉన్న జిల్లా గుంటూరు జిల్లా తెలుగుదేశానికి కంచుకోట మన జిల్లా నిన్న జరిగిన ఎన్నికల్లో జిల్లా మొత్తం తెలుగుదేశం అభ్యర్థులకు పట్టం కట్టిన పట్టున్న జిల్లా గుంటూరు జిల్లా ఈ జిల్లాలో మొత్తం 17 అసెంబ్లీ మూడు పార్లమెంటు స్థానాలలో తెలుగుదేశం అభ్యర్థులు విజయంక మోగించారు అధినేత చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ ఉన్న జిల్లా కూడా గుంటూరు జిల్లా నే కేంద్ర కార్యాలయం ఇక్కడే ఉంది పార్టీ నిర్ణయాలు ఇక్కడి నుంచే జరుగుతాయి లోకేష్ మన జిల్లాలో మంగళగిరి నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు అయితే ఇక్కడే అధిష్టానానికి పెద్ద టాస్క్ వచ్చి పడింది ఏకపక్షంగా ఫలితాలను ఇచ్చిన గుంటూరు జిల్లాలో ఎమ్మెల్యేలు ఆశించి భంగపడ్డ నేతలు ఐదేళ్లు కష్టకాలంలో పార్టీని నడిపిన నాయకులు ఇలా తెలుగుదేశం గెలుపు కోసం వీర పోరాటం చేసిన అనేకమంది నాయకులు అధికారం రావడంతో అధికారంలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తూ నామినేట్ పోస్టులు కోసం క్యూ కడుతున్నారు ఇది తెలుగుదేశం అధిష్టానానికి ఒక సవాలుగా మారింది నిన్ననే అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో నామినేట్ పోస్టుల భర్తీకి జాబితాలను సిద్ధం చేయండి అని సంబంధిత నియోజకవర్గం నాయకులకు దిశా నిర్దేశం చేశారు దీంతో నామినేట్ పోస్ట్ లాక్ ఆశిస్తున్న నేతలు అధినాయకుల వద్దకు పరుగులు తీస్తున్నారు ముఖ్యంగా గుంటూరు జిల్లా నుండి మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు అనేకమంది ఎమ్మెల్యే సీట్లను ఆశించి చివరి నిమిషంలో సామాజిక సమీకరణలు ఆర్థికబలాబలా నేపథ్యంలో సీట్లు కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యతగా పదవులు వస్తాయని భావిస్తున్నారు ముఖ్యంగా గుంటూరు జిల్లాలో సీనియర్ నాయకులు తెనాలి సీటు ఆశించి జనసేన పొత్తులో ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెదకూరపాడు సీటు పోటీపడి సీటు కోల్పోయిన కొమ్మలపాటి శ్రీధర్ తన ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసి వైసీపీ నుండి టిడిపిలోకి వచ్చిన జంగా కృష్ణమూర్తి అదేవిధంగా వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు పొన్నూరు మాజీ శాసనసభ్యులు రావి వెంకటరమణ మరికొందరు సీనియర్ నేతలు కోవెలమూడి నాని దేగల ప్రభాకర్ వెంకటేష్ యాదవ్ తాడిశెట్టి మురళి మాజీ వికలాంగుల సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు రాయపాటి శ్రీనివాసరావు నిమ్మల శేషయ్య మన్నవ మురళీకృష్ణ పిల్లి మాణిక్యాలరావు కందుకూరి వీరయ్య డొక్కా ప్రసాద్ మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు మాకినేని పెదరత్తయ్య ఇటీవల వైసీపీ నుండి టీడీపీకి వచ్చిన రెబల్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సీనియర్ టిడిపి నేత వెన్న సాంబశివరెడ్డి నంబూరి సుభాని మన్నం మల్లిబాబు కోడెల శివరాం నల్లపాటి రాము చిరుమామిళ్ల మధు మద్దిరాల మ్యాని చిట్టిబాబు. రాజా మాస్టారు కనపర్తి శ్రీనివాసరావు సుఖవాసి శ్రీనివాసరావు గోడపాటి శ్రీనివాసరావు పోతినేని శ్రీనివాసరావు మల్లెల రాజేష్ వడ్రాణం హరిబాబు సిరిపురం శ్రీధర్ దామచర్ల శ్రీనివాసరావు రాయపాటి సాయి ఇలా ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి దాదాపు వందమంది నామినేట్ పోస్టుల కోసం క్యూ కట్టారు కొందరు ఎమ్మెల్సీలు వస్తాయని కూడా ఆశిస్తున్నారు బీసీ నేత ఎమ్మెల్సీ ని త్యాగం చేసిన జంగా కృష్ణమూర్తి కి మొదట ఎమ్మెల్సీ గౌరవిస్తారని భావిస్తున్నారు ఇక మిగిలిన నేతలు కార్పొరేషన్ చైర్మన్ గా బీసీసీబీ చైర్మన్గా జిల్లా పరిషత్ చైర్మన్ గా మార్కెట్ యార్డ్ చైర్మన్లు ఇలా అనేక కార్పొరేషన్లు చైర్మన్ పదవి కోసం పరుగులు తీస్తున్నారు రాజకీయ చైతన్యము ఉన్న గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీలో నాయకత్వం కూడా అధికంగా ఉండడం కుల సమీకరణలు సామాజిక సమీకరణల సమతుల్యతతో నామినేట్ పోస్టుల ఎంపిక కసరత్తు అధిష్టానానికి బిగ్ టాస్క్ గా మారింది ఇప్పటికే నాయకులు ఎవరికి వారు అధినేత చంద్రబాబు యువనేత పవన్ కళ్యాణ్ ద్వారా ప్రయత్నాలు ముమ్మరం చేశారు అయితే పార్టీలో సామాన్య క్యాడర్ మాత్రం కష్టకాలంలో పార్టీ కోసం నిలబడి కేసులు ఎదుర్కొని ముందుండి పార్టీని నడిపించి ఆర్థికంగా చితికిపోయి ఎమ్మెల్యే స్థానాల ను త్యాగం చేసిన నేతల త్యాగాలను అధినేతలు గుర్తించి పదవులు ఇవ్వాలని కోరుకుంటున్నారు చూడాలి మరి తెలుగుదేశానికి పొట్టున గుంటూరు జిల్లాలో పట్టు నిలుపు కునేందుకు నామినేట్ పోస్టులు ఎవరిని వరిస్తాయో అన్నది సర్వత్రా చచ్చినయాంశం అయిపోయింది.



## పూడిక తీత పనులను త్వరగా పూర్తి చేయండి

◆ నగర కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు,మహానాడు:

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన ఔట్ ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులను వేగంగా చేపట్టాలని, పనులకు ముందు, అనంతరం ఫోటోలు తీయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ బుడంపాడు, సంగడి గుంట, కమ్మ శేషయ్య గ్రౌండ్ రోడ్, నల్లచెరువు తదితర ప్రాంతాల్లోని అవుట్ ఫాల్ డ్రైన్లలో జరుగుతున్న పూడిక తీత పనులను ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వర్షం నీరు నిలిచి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. వర్షాలకు ఎక్కడా వర్షం నీరు నిల్వ ఉండకుండా అధికారులు భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రధాన అవుట్ ఫాల్ డ్రైన్లలో పూడిక తీత పనులు త్వరగా పూర్తి చేసి, ప్రతి ఏడాది వర్షాలకు పొంగే ఇంటర్నల్ డ్రైన్లలో కుడా పూడిక తీయడానికి, వాటిపై ఉన్న ఆక్రమణల తొలగింపుకు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పూడిక తీత పనులను ఎమినిటి కార్య దర్శులు దగ్గర ఉండి పర్యవేక్షణ చేయాలని, పూడిక



తీతకు ముందు, తర్వాత ఫోటోలు తీయాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో స్థానికుల సంతకాలు తీసుకోవాలని, డ్రైన్ పూర్తి డెప్త్ వరకు పూడిక తీయాలన్నారు.

ఈ పర్యటనలో ఎస్.ఈ. శ్యాం సుందర్, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్, ఈఈలు కోటేశ్వరరావు, కొండారెడ్డి, ఎస్.ఎస్.లు రాంబాబు, ఆయుబ్ ఖాన్, డిఈఈ శ్రీధర్, ఏఈలు సునీల్ కుమార్, రాంబాబు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చే పాలన అందిద్దాం..

◆ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

◆ కక్ష సాధింపు చర్యలు వద్దు.

◆ అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలి.

◆ నాయకులంతా సమన్వయంతో కలిసి ముందుకెళ్లాలి.

◆ జనసేన, బిజెపి నాయకులను తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

◆ త్వరలో అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తా.

◆ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరూ పని చేయాలి.

◆ క్రోసూరు మండల నాయకులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మహానాడు:

ఈరోజు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్రోసూరు మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో గ్రామాల వారీగా విడివిడిగా సమావేశమై నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆశీర్వదిస్తేనే తాము అధికారంలోకి వచ్చామన్నారు. ఎటువంటి బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రజా క్షేమమే ధ్యేయంగా తన ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. నాయకులంతా సంయమనంతో ఉండాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు.



జనసేన, బిజెపి మద్దతుతో అధికారంలోకి వచ్చామని వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులకు సూచించారు. త్వరలో అధికారులు అందరితో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తానని ప్రజాక్షేమమే ధ్యేయంగా అందరూ పనిచేయాలని సూచించారు.

## చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటుకు కృషి చేస్తా

◆ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మహానాడు:

ప్రజల ఆకాంక్షాలను గౌరవిస్తూ, వారి సమస్యల సాధన కోసం నిత్యం ప్రయత్నిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట రైల్వేలైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని, సభ్యులు మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటుకు గతంలో హామీ ఇచ్చిన మేరకు కృషి చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమాధానం ఇస్తూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని, ఈ దిశగా తన వంతుగా ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి రైల్వేలైన్ ఏర్పాటు దిశగా ప్రయత్నిస్తానని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే ప్రభుత్వం తమదని వెల్లడించారు.

చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు వల్ల బహుళ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.స్థానికంగా ఉన్న పరిశ్రమలకు ఎగుమతి,దిగుమతి సులభతరం అవుతుందని, వివిధ ప్రాంతాల నుంచి



ఈ ప్రాంతంలో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు రవాణా వ్యవస్థ మెరుగుపడే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు కొండవీడు లాంటి పర్యటక కేంద్రం అభివృద్ధి చెందుతుందని, చిలకలూరిపేట కు రైల్వేలైన్ వల్ల ఈ ప్రాంతం అన్ని విధాలుగా పురోగమిస్తుందని వివరించారు. కార్యక్రమంలో రైల్వేలైన్ సాధన సమితి సభ్యులు మల్లిఖార్జున్, నవీన్ ఉన్నారు.


### శాసనసభ్యులు కన్నా చొరవతో

## కదిలిన మున్సిపల్ యంత్రాంగం

పల్నాడు, మహానాడు:

సత్తెనపల్లి పట్టణంలో గత ప్రభుత్వంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉన్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో చిన్నపాటి వర్షం పడినా సైడ్ డ్రైన్లు పొంగిపొర్లుతు ఉండేవి. మురుగునీరు నిలిచి ఉండటం వలన తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. సత్తెనపల్లి పట్టణవాసులు జీవితాన్ని నరకం చేసింది. సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం. విస్మయానికి గురిచేస్తుంది. ఈ విషయాన్ని పరిశీలించి సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా





లక్ష్మీనారాయణ త్వరితగతిన డ్రైనేజీ వ్యవస్థ పుడికలు తీయాలని మున్సిపల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదేశాల ప్రకారం మున్సిపల్ అధికారులు డ్రైనేజీ వ్యవస్థ బాగుపరిచే ప్రక్రియలో నిమగ్నమయ్యారు..

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 26, జూన్ 2024


రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రకాష్ యాదవ్‌ని సచివాలయంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రతో కలిసి గుంటూరు మహిళా మోర్చా కోశాధికారి Dr. స్రవంతి, ఆంధ్ర ప్రదేశ్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు Dr.సతీష్ మరియు Dr. శ్వేత, సాయి ప్రస్తుతం దంత వైద్యులను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా PHC లో చెయ్యాల్సిన నియామక కొరతను భర్తీ చెయ్యాల్సిందిగా వినతి పత్రం ఇచ్చి కోవిడ్ సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా దంత వైద్యుల సేవలు గుర్తించాలని, మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.... మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించటం ఆనందదాయకం....








## మరు జన్మ ఉంటే... మళ్లీ కుప్పం

# ముద్దుబిడ్డగానే పుడతా

(మొదటిపేజీ తరువాయి..)

బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... "నేను 9వ సార్లు ఎమ్మెల్యే అయితే...రూ.8 సార్లు కుప్పం నుండే విజయం సాధించాను. అన్ని ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో కుప్పం ప్రజలు నన్ను గెలపించారు. నామినేషన్ కు నేను రాకపోయినా మీరే నా తరపున వేశారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దు బిడ్డగానే పుడతాను. 164 మంది ఎమ్మెల్యేలతో కూటమి గెలిచింది....వైసీపీని చిత్తుగా ఓడించారు. ప్రజాస్వామ్యంలో



విగ్రవీగితే వైసీపీకి పట్టిన గతే ఎవరైనా పడుతుంది.

చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలకు 7 స్థానాలను ప్రజలు గెలిపించారు. 20 పార్లమెంట్లలో 7కు 7 స్థానాలు గెలివడం ఒక చరిత్ర. 21 పార్లమెంట్ స్థానాలు కూటమికి ఇచ్చారు. వైసీపీ ఒక అరాచక పార్టీ. దాన్ని ఇంటికి పంపడానికి టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టాయి. ఈ ఎన్నికల ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరిగరాయబోతున్నాం. నేను చేపట్టబోయే ఏ కార్యక్రమాన్ని అయినా ఇక్కడే ప్రయోగించి...ఆ తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తా." అని సీఎం అన్నారు.

### వెనకబడిన వర్గాలే నా సామాజికవర్గం

మొన్నటి ఎన్నికల్లో చదువుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చాం. కేబినెట్ లో 17 మంది కొత్తవారికి అవకాశం ఇచ్చాం. 7 మంది మొదటిసారి గెలిచి...మొదటి సారి మంత్రులు అయ్యారు. యువతకు టీడీపీ ప్రాధాన్యం ఇస్తుంది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుంది. సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కుప్పంలో నాకు సామాజికవర్గం లేదు..వెనకబడిన వర్గాలే నా సామాజిక వర్గం.



8 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చాం. నాలుగో సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాను. మొదటి పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టును సందర్శించాను...రెండో పర్యటన రాష్ట్ర భవిష్యత్తు అయిన అమరావతిలో పర్యటించాను. ఆ తర్వాత అసెంబ్లీ, కేబినెట్ సమావేశాలు పెట్టుకున్నాం. నా ప్రత్యక్ష దేవుళ్లు అయిన కుప్పం ప్రజలను కలవడానికి వచ్చాను. ప్రజా క్షేత్రానికి వెళ్లేందుకు ఇక్కడి నుండే శ్రీకారం చుట్టాను. కుప్పం ప్రజలకు రుణపడి ఉన్నా.

ఐదేళ్లలో మీ రుణం తీర్చుకుంటా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి కుప్పంను అన్ని విధాలా అగ్రస్థాతానంలో ఉంచుతా. పేదరికం లేని సమాజం నా లక్ష్యం. 1989లో మొదటి సారి కుప్పం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను...అప్పటి నుండి 8 సార్లు వరుసగా గెలిచాను." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల

"2019 నుండి 2024 వరకు ఒక పీడకల. ఐదేళ్లు అరాచకం సృష్టించారు...దౌర్జన్యాలు చేశారు. నా జోలికే వచ్చారు. అన్నాక్యాంటీన్ పెట్టి అన్నం పెట్టాలనుకుంటే వైసీపీ నేతలు దౌర్జన్యం చేశారు. కుప్పంలో గ్రానైట్ మొత్తం తినేసి కేజీఎఫ్ తలపించేలా దోపిడీ చేశారు. నేను కుప్పం వస్తున్నానంటే జీవో-1 ద్వారా మన వాళ్లపై దాడులు చేసి కేసులు పెట్టారు...30 మందిని జైల్లో పెట్టారు. ఇది నేను మర్చిపోతానా.?

నాకు ఎవరిపైనా కోపం లేదు...కుప్పం ప్రజలపై ప్రేమ మాత్రమే ఉంది. ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా చెప్తున్నా...కుప్పంలో రౌడీ యిజం చేస్తే అదే చివరి రోజు. రౌడీ యిజం, గంజాయి కుప్పంలో ఉండటానికి వీలులేదు. కుప్పం మున్సిపాలిటీలో పన్నులు పెంచారు తప్ప అభివృద్ధి లేదు. మోడల్ మున్సిపాలిటీగా కుప్పంను మార్చుతాం. ఔటర్ రింగ్ రోడ్ వేస్తా. నాలుగు మండల కేంద్రాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### కుప్పంలో ప్రతి ఎకరాకు నీళ్లందిస్తాం

రూ.2 లకే 20 లీటర్లు నీళ్లు ఇస్తే దాన్ని కూడా నాశనం చేశారు. కుళాయి ద్వార ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తా. హంద్రీనీవా కాలువను ఎన్టీఆర్ ప్రారంభించారు. నేను వి.కోట వరకు నీళ్లు తెచ్చాను. 5 ఏళ్లలో వైసీపీ హయాంలో 5 కి.మీ మేర కూడా నీళ్ల తీసుకురాలేదు. సినీ సెట్టింగులు పెట్టి ట్యాంకర్లలో నీళ్లు తెచ్చి కాల్వలో పోశారు. వైసీపీకి ఏమాత్రం రైతులపై ప్రేమ లేదు. అన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయి. త్వరలోనే సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై శ్వేత పత్రం విడుదల చేస్తాను.

హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులు నింపి కుప్పంలో కరవు అన్నది లేకుండా చేస్తాం. యామిగానిపల్లె, మనమాదన పల్లెలో రెండు చెరువులు నిర్మించి టీఎంసీ మేర నీటిని నింపుతాం. చెక్ డ్యాములు నిర్మించి నీళ్లు నిల్వ చేస్తాం. అవసరమైతే లిఫ్ట్ లు పెట్టి పొలాలకు నీళ్లు ఇస్తాం. సాగునీళ్లు ఇస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారు..ఇక్కడ అన్ని రకాల పంటలు పండిస్తారు. కుప్పం పట్టు పరిశ్రమకు కేంద్ర బిందువు.

ఇక్కడ విమానశ్రయ నిర్మాణాన్ని చేపడితే దుర్మార్గులు నిలిపేశారు. వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. నాడు నేను ఆవులు పట్టిస్తే ఎగతాళి చేశారు..కానీ ఇప్పుడు అవే జీవనాధారం అయ్యాయి. పాల ఉత్పత్తిని పెంచుతాం...గొర్రెల



పెంపకాన్ని ప్రోత్సహిస్తాం. పేదరిక నిర్మూలన నా జీవిత ఆశయం...పేదరికం లేని కుటుంబం రావాలి.

కుప్పం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీ మళ్లీ ఏర్పాటు చేస్తాను.మల్లనూరు, రాళ్లమదుగూరును మండలాలుగా చేస్తున్నాం. కృష్ణగరి, కేజీఎఫ్, బెంగళూరు, చెన్నై కుప్పం దగ్గరగా ఉంటుంది...అభివృద్ధి చేసుకోవడానికి బ్రహ్మాండంగా ఉంటుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### 7 అంశాలపై త్వరలో శ్వేత పత్రాలు

యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. కుప్పంకు టెక్స్



టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వివిధ రకాల పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ద్రవిడ యూనివర్సిటీపై దృష్టి పెట్టి ప్రక్షాళన చేస్తా. యూనివర్సిటీ సిబ్బందికి జీతాలు సరిగా ఇవ్వడం లేదు...జీతాలు కూడా విడుదల చేయిస్తా. ఎడ్యుకేషన్ హబ్ గా కుప్పంను మార్చుతాం. మనం కట్టిన కమ్యూనిటీ భవనాలను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసింది...వాటిని పూర్తి చేస్తాం.

తిరుపతి గంగమ్మ, నల్లప్ప కొండ గేటురాయిస్వామి ఆలయం, కోదండ రామాలయం, ధర్మరాజుల ఆలయాలను అభివృద్ధి చేస్తాం. వైసీపీ నేతలు గంజాయిని కూడా పెరట్లో పెంచారు...గంజాయి సరఫరాపై ఉక్కు పాదం మోపుతాం.

వైసీపీ అరాచకాలు చూసిన ప్రజలు కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గాజువాక, బీమిలి, మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీని ప్రజలు కూటమి అభ్యర్థులకు ఇచ్చారు.

పవన్ కళ్యాణ్ కూడా భారీ మెజారిటీతో గెలిచారు.. ప్రజలకు అండగా నిలబడతారన్న నమ్మకంతోనే గెలిపించారు. నా ఇంట్లో ఆడపడుచులు ఎప్పుడూ బయటకు రాలేదు..కానీ మొన్నటి ఎన్నికల సమయంలో రావాల్సి వచ్చింది. వైసీపీ చేసిన అరాచకాలకు మహిళలు కూడా ఇంటి నుండి బయటకు వచ్చి పోరాడారు. వైసీపీ ఐదేళ్ల పాటు చేసిన తప్పులు, అరాచకాలతో నేను మోయలేనన్ని సమస్యలు తెచ్చి పెట్టారు. అప్పులు విపరీతంగా చేశారు. అయినా కష్టాలున్నాయని పారిపోయేవాన్ని



కాదు. ఎక్కడెక్కడ అప్పులు తెచ్చారో అంతుబట్టటం లేదు. త్వరలో 7 అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేయ బోతున్నాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి.. రాజముద్ర వేస్తాం

"16,347 పోస్టుల భర్తీకి ఇచ్చిన మాట ప్రకారం సంతకం చేశాం...కేబినెట్‌లో కూడా ఆమోదం తెలిపాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి పట్టాదారుపుస్తకాలపై బొమ్మలు ముద్రించుకున్నారు. టైటిల్ రిజిస్ట్రేటర్ ను పెట్టుకుని భూములు దోచుకోవాలని చూశారు. అందుకే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేసేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి పుస్తకాలు రైతులకు అందిస్తాం.

పెన్షన్ ను కూడా రూ.4 వేలకు పెంచాం...మూడు నెలల బకాయి కలిపి జూలైలో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. అన్న క్యాంటీన్లు కూడా 183 ప్రారంభించబోతున్నాం...వాటిని కూడా పెంచుకుంటూ పోతాం. స్కిల్ గణన కూడా చేపట్టి ఎవరికి ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వాలో చేస్తాం. సమైక్యరాష్ట్రంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలు బలంగా తయారయ్యాయి.

పసుపు కుంకుమ కింద ప్రతి డ్వాక్రా మహిళకు గతంలో రూ.10 వేలు అందించాం. వడ్డీలేని రుణాలు అందించాం. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తాం. డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం. సూపర్-6 కూడా అమలు చేస్తాం." అని అన్నారు.

### రాజధాని నిర్మాణానికి విరాళాలు

అమరావతి రాజధానికి పలువురు విరాళాలు అందించారు. కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుకు విరాళాలకు సంబంధించిన చెక్కులను అందించారు. చిత్తూరు జిల్లా డ్వాక్రా సంఘాల తరపున రూ.4.5 కోట్లు, రామకుప్పంకు చెందిన టీడీపీ నేత ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంకు చెందిన ప్రేమ్ కుమార్ రూ.లక్షను విరాళంగా అందించారు. సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు అభినందించారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 26, జూన్ 2024




## ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి. తారకరామారావు గారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటి నటులకు “కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్” 2024 , హైదరాబాద్ లోని హొటల్ “దసపల్లా”లో నంది అవార్డుల ప్రధానోత్సవం అతిరధ మహారథుల సమక్షంలో జరుగును. “కళావేదిక” (ఆర్.వి..రమణ మూర్తి గారు), “ రాఘవి మీడియా” ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును . ఈ సందర్భంగా వేడుకకు విశిష్ట అతిథిగా రావాలన్న మా ఆహ్వానాన్ని మన్నించి అంగీకరించినందుకు తెలంగాణ రాష్ట్రా రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఎన్టీఆర్ మీద ఉన్న అభిమానంతోనే ఆయన ఈ కార్యక్రమానికి రావడానికి ఒప్పుకున్నారు. కావున ఈ నెల 29 న సినీ ప్రముఖులు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విన్నపం.



## ‘ఆయ్’ గ్రాండ్ రిలీజ్

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రెస్టీజియస్ బ్యానర్ జీఎ2 పిక్చర్స్, బన్నీవాస్, విద్యా కొప్పినీడి, నార్నే నితిన్, అంజి కె.మణిపుత్ర కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఫన్ ఎంటర్‌టైనర్ ‘ఆయ్’ గ్రాండ్ రిలీజ్ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్ఠాత్మక సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం ‘ఆయ్’. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

‘ఆయ్’ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్‌టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది.

## చీరకట్టు...ముక్కుపుడక



మంచు మనోజ్ తో కలిసి ఝుమ్మంది నాదం సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ తాప్సి. టాలీవుడ్ లో కెరీర్ ఆరంభించిన ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ సూపర్ స్టార్, బాద్ షా షారుఖ్ ఖాన్ తో కలిసి ఈ అమ్మడు చేసిన సినిమా డుంకీ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో కమర్షియల్‌గా ఈ అమ్మడు మరింత బిజీగా సినిమాలు చేయబోతుంది. ఇంతకు ముందు లేడీ ఓరియంటెడ్ సినిమాలు మాత్రమే చేసిన ఈ అమ్మడు ఇప్పుడు అన్ని సినిమాలు చేస్తుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగా చీర కట్టు లో నడుము నాభి అందం చూపిస్తే వైరల్ అవుతాయి. ఈ ఫోటోల్లో పెద్దగా స్కిన్ షో చేయకున్నా కూడా భలే ఉందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముక్కు పుడక పెట్టుకుని, చీర కట్టుకుని ఈ అమ్మడు కెమెరాకి ఇచ్చిన ఫోజ్‌లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తెలుగులో మళ్లీ ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడీగా నటించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## ఆగస్ట్ 15న “35-చిన్న కథ కాదు”



60 ఇయర్స్ సక్సెస్ ఫుల్ లెగసీ గల సురేష్ ప్రొడక్షన్స్, 2 ఇయర్స్ లాంగ్ గ్యాప్ తర్వాత వారి కొత్త చిత్రం క్లీన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన న్యూ ఏజ్ ఫ్యామిలీ డ్రామాతో వస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్‌తో పాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో రూపొందిన ఈ మూవీలో నివేతా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. ఈ మూవీకి “35 – చిన్న కథ కాదు” అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ప్లజెంట్ గా డిజైన్ చేసిన పోస్టర్ ద్వారా మేకర్స్ టైటిల్ ని రివిల్ చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా క్లీన్ ఎంటర్ టైన్ మెంట్ తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం ఖాయమని మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు.



## ‘ఎస్ బాస్’ టీమ్.. షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్సిటీ చైర్మన్ కొనేరు సత్యనారాయణ సినీ రంగంలోనూ రాణిస్తున్నారు. కె స్టూడియోస్ బ్యానర్‌పై ‘రాక్షసుడు’, ‘ఖిలాడి’ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మించిన ఆయన ఇప్పుడు తన తదుపరి చిత్రం ‘ఎస్ బాస్’ను రూపొందిస్తున్నారు. కాంచన కోనేరు సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మిస్టరీ థ్రిల్లర్ ‘సెవన్’ తర్వాత డైనమిక్ యాక్టర్ హవీష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు.

‘నువ్విలా’ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన హవీష్, ‘రామ్ లీల’, ‘జీనియస్’ వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే. ‘భాగమతి’ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అశోక్ ‘ఎస్ బాస్’ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా అన్నీ అంశాలతో రూపొందుతోంది. మంగళవారం హవీష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఎస్ బాస్ చిత్రం నుంచి హవీష్ స్టైలిష్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కతోన్న ‘ఎస్ బాస్’ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ప్రముఖ రచయిత ఆకుల శివ ఈ చిత్రాన్ని కథ, మాటలను అందించారు. సీనియర్ స్టార్ కమెడియన్ బ్రహ్మానందం ఈ చిత్రంలో కీలక పాత్రను పోషించారు.





హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ వీడీ 14 ఇటీవలే అనౌన్స్ అయ్యింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. వీడీ 14 నుంచి ఈ రోజు కాస్టింగ్ కాల్ ప్రకటన చేశారు. ఔత్సాహిక నటీనటులను ఎంపిక చేసి వీడీ 14లో నటించే అవకాశం కల్పించనున్నారు. తిరుపతి, అనంతపురం, కడప, కర్నూల్ లో జూలై 1వ తేదీ నుంచి జూలై 9వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆడిషన్స్ జరగనున్నాయి.

ఈ సినిమా షూటింగ్ మొత్తం రాయలసీమలోనే జరగనుంది. నటనలో ప్రతిభ గల కొత్త టాలెంట్ కు ఇది గొప్ప అవకాశం అని చెప్పుకోవచ్చు. ఒక వీరుడి పోరాటాన్ని చూపిస్తూ 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు రాహుల్ సంకృత్యన్. ‘డియర్ కామ్రేడ్’, ‘ఖుషి’ వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. ‘టాక్సీవాలా’ లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు.

## కాస్టింగ్ కాల్ అనౌన్స్ చేసిన హీరో విజయ్ దేవరకొండ

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144